www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 4 సంచిక -113 శుక్రవారం 7 ఆగస్టు 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# పంద్రాగస్టు నుంచి కొత్త రేషన్ కార్డులు

**సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి**

**అన్ని నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమం**

**డెబిట్ కార్డు సైజులో బార్‌కోడ్‌తో రానున్న కొత్త కార్డులు**





**హైదరాబాద్ ఆగష్టు 6,(ప్రజావినికిడి):**
రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 15 నుంచి 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ పేదల కోసం కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. అది కూడా ఒకేసారి దాదాపు 1.05 కోట్ల కార్డులు ఇవ్వాలని భావిస్తున్నారు. గడచిన పదేండ్లలో కొత్త రేషన్‌కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తులు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికే తెలంగాణలో దాదాపు 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటికి ఇప్పుడు ఇవ్వనున్న 1.05 కోట్ల కొత్త కార్డులు అదనం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అడపాదడపా 19 లక్షల వరకు కొత్త తెల్లకార్డులు ఇచ్చింది. కొందరికి ఇచ్చి, మరికొందరికి ఇవ్వకపోవడంతో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతూ వస్తున్నది. దీన్ని గమనించిన సీఎం రేవంత్‌రెడ్డి అర్హులైన పేదలందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలని నిర్ణయించారు.

మిగతా 2లో.



# రైతుల కోసం రూ.23,731 కోట్ల 'గోబర్ధన్' పథకం

**కేంద్ర క్యాబినెట్ ఆమోదం -పశువుల పేడ, వ్యవసాయ వ్యర్థాలకు పెరగనున్న డిమాండ్**

**సీబీజీ ఉత్పత్తిని పది రెట్లు పెంచే లక్ష్యంసీబీజీకి ప్రభుత్వం మద్దతుతో స్థిర ధర**

**కొత్త బయోగ్యాస్ ప్లాంట్లకు రూ.2 కోట్ల వరకు సాయం -గ్రామీణ ఉపాధి, పెట్టుబడులకు ఊతం**

**ఢిల్లీ ఆగష్టు 6,(ప్రజావినికిడి):**
వ్యవసాయ అవశేషాలు, పశువుల వ్యర్థాలతో అదనపు ఆదాయం పొందేలా రైతులకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక అవకాశం కల్పించింది. బయోగ్యాస్ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా రూ.23,731 కోట్ల వ్యయంతో 'గోబర్ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర క్యాబినెట్ గురువారం ఆమోదం తెలిపింది.2026-27 నుంచి 2035-36 వరకు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. దేశీయంగా 'కంప్రెస్డ్ బయోగ్యాస్' (సీబీజీ) ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే ప్రధాన లక్ష్యంగా కేంద్రం నిర్ణయించింది. రైతుల నుంచి సేకరించే పశువుల పేడ,

మిగతా 2లో.

# యూపీఐపై ఛార్జీలకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్..

**వాయిస్ ఓటుతో చర్చ లేకుండానే బిల్లు పాస్**

**యూపీఐపై ఛార్జీలకు చట్టపరమైన మార్గం**

**ఎండీఆర్ మినహాయింపు నిబంధన తొలగింపు**

**పెద్ద వ్యాపారులకే ఛార్జీలు వర్తించే అవకాశం**




**ఢిల్లీ ఆగష్టు 6,(ప్రజావినికిడి):**
డిజిటల్ చెల్లింపులకు సంబంధించి కీలక మార్పులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే అవకాశానికి మార్గం సుగమం చేసే 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ (సవరణ) బిల్లు-2026'ను

మిగతా 2లో.

# ఏపీ ప్రతిపాదన వెనక్కి

**పోలవరం-బనకచర్లకు కేంద్రం బ్రేక్..**

**పర్యావరణ ప్రతిపాదనను వెనక్కి పంపిన కేంద్రం**

**ఈఏసీ నివేదికల ఆధారంగా నిర్ణయం**

**ట్రిబ్యునల్ తీర్పుపై అభ్యంతరాలు**

**పొరుగు రాష్ట్రాల ఆందోళనలను గుర్తుచేసిన కేంద్రం**

**సీడబ్ల్యూసీ అనుమతులు తప్పనిసరని సూచన**

**ఢిల్లీ ఆగష్టు 6,(ప్రజావినికిడి):**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ అనుమతుల ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వెనక్కి పంపింది. ఈ విషయాన్ని కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ లిఖితపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు.

మిగతా 2లో.



# దిశ బిల్లు ఉపసంహరణ

**ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు**

**దిశ బిల్లు-2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లుల ఉపసంహరణ**

**యూడీఏల పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం ఆమోదం**

**రెండు కొత్త ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు**

**కొత్త జిల్లాలకు 15 కొత్త డీఈవో పోస్టులు**

**అమరావతి క్యాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్‌కు రూ.1002.49 కోట్లు కేటాయింపు**

**వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి**

**అమరావతి,ఆగష్టు 6,(ప్రజావినికిడి):**
పలు కీలక నిర్ణయాలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో 34 అజెండా అంశాలపై చర్చించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ యాక్ట్-2026, ఏపీ పీపీపీ పాలసీ-2026 ముసాయిదాకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

మిగతా 2లో.




# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

**నైనీ గనుల నుంచి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గురాక**

**రజైపూర్ వద్ద రైలుకు స్వాగతం పలికిన అధికారులు**

**బొగ్గు రాకపై డిప్యూటి సిఎం భట్టి ఆనందం**



# సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ నంబర్ 1

**: పీఎంవో సమీక్షలో వెల్లడి**

**9 కీలక అంశాల ఆధారంగా కేంద్ర హోం శాఖ మూల్యాంకనం**

**తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితీరుకు ప్రత్యేక ప్రశంసలు**

**ఫిర్యాదుల కోసం 1930 నంబర్‌కు డయల్ చేయాలని ప్రజలకు సూచన**




**ఢిల్లీ ఆగష్టు 6,(ప్రజావినికిడి):**
సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) 'ప్రగతి' సమీక్షలో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన మూల్యాంకనంలో ఈ విషయం వెల్లడైంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దేశంలోని అన్ని రాష్ట్రాల సైబర్ సెక్యూరిటీ బ్యూరోల పనితీరును తొమ్మిది కీలక పారామితుల ఆధారంగా విశ్లేషించి ఈ ర్యాంకును ఖరారు చేసింది. స్టేట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (Ṣా4జ) ఏర్పాటు, ఇ-జీరో ఎఫ్ఐఆర్

మిగతా 2లో.

## అసమానతలు ఉన్నంత కాలం

# రిజర్వేషన్లు కొనసాగాలి

**రిజర్వేషన్లను అంబేడ్కర్ దృక్పథంలో చూడాలని సూచన**

**లబ్ధి పొందిన వారు కోటా వదులుకోవాలని పిలుపు**

**రిజర్వేషన్లపై భగవత్ కీలక వ్యాఖ్యలు.**

**రిజర్వేషన్ల అమలు రాజకీయాలకు అతీతంగా ఉండాలని హితవు**

**అసమానతలు తగ్గితే కోటా అవసరం తగ్గుతుందని వివరణ**

**ఢిల్లీ ఆగష్టు 6,(ప్రజావినికిడి):**
రిజర్వేషన్లపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. సమాజంలో అసమానతలు ఉన్నంత కాలం రిజర్వేషన్లు కొనసాగాల్సిందేనని స్పష్టం చేశారు. అయితే వాటి వల్ల ఇప్పటికే

మిగతా 2లో.



# గోదావరి ప్రాజెక్టులకు సమాధి

**ఎపి డైరెక్షన్‌లో నడుస్తున్న జీఆర్ఎంబీ**

**తెలంగాణకు జై అనని**

**రేవంత్ సిఎంగా ఉన్నారు**

**జయశంకర్ ఆరాటం..కెసిఆర్**

**పోరటంతోనే తెలంగాణ సాకారం**

**జయశంకర్ జయంతి సందర్భంగా**

**నివాళి అర్పించిన హరీష్ రావు**

**సిద్దిపేట,ఆగష్టు 6,(ప్రజావినికిడి):**
కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఏ రోజూ కూడా జై తెలంగాణ అనలేదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. తెలంగాణ

మిగతా 2లో.



## రైతుల కోసం రూ.23,731 కోట్ల 'గోబర్ధన్' పథకం

**మొదటిపేజీ తరువాయి**

వ్యవసాయ వ్యర్థాలకు డిమాండ్ పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా విస్తరించనున్నాయి.సీబీజీ ఉత్పత్తిదారులకు స్థిరమైన మార్కెట్ కల్పించేందుకు ప్రత్యేక కొనుగోలు విధానాన్ని కేంద్రం తీసుకొచ్చింది. అలాగే సీబీజీకి ప్రతి ఎంఎంబీటీయూకు రూ.2,110 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించింది. దీనివల్ల ఉత్పత్తిదారులకు దీర్ఘకాలిక ఆదాయ భరోసా లభించనుంది.

కొత్తగా ఏర్పాటు చేసే సీబీజీ ప్లాంట్లకు రోజుకు ఒక టన్ను ఉత్పత్తి సామర్థ్యానికి గరిష్ఠంగా రూ.2 కోట్ల వరకు మూలధన సాయం అందించనున్నారు. ఇప్పటికే ఉన్న ప్లాంట్ల విస్తరణకు కూడా ఈ సాయం వర్తిస్తుంది. ముడి పదార్థాల సేకరణ, సేంద్రియ ఎరువుల తయారీ, విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధికి కూడా ప్రోత్సాహం లభించనుంది.సీబీజీ ప్లాంట్లను గ్యాస్ పైప్‌లైన్లతో అనుసంధానించేందుకు అవసరమైన మౌలిక వసతులకు మద్దతు ఇవ్వనున్నారు. ఎంఎస్ఎంఈ ఆధారిత ప్రాజెక్టులకు రుణ హామీ పథకం కూడా అమలు చేయనున్నారు. దీంతో పెట్టుబడులు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని కేంద్రం భావిస్తోంది.

# ఏపీ ప్రతిపాదన వెనక్కి

**మొదటిపేజీ తరువాయి**

కేంద్ర పర్యావరణ శాఖలోని ఎన్విరాన్‌మెంట్ అసెస్‌మెంట్ కమిటీ (ఈఏసీ) నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 1980 గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ తీర్పుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన, నీటి వినియోగ ప్రతిపాదనలు విరుద్ధంగా ఉన్నాయనే అభ్యంతరాలు వచ్చినట్లు వెల్లడించారు. అలాగే తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రయోజనాలపై ప్రభావం పడే అవకాశం ఉందనే అంశాన్ని కూడా ఈఏసీ పరిగణనలోకి తీసుకుంది.

ప్రాజెక్టుకు ముందు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ద్వారా వరద జలాల లభ్యతపై సమగ్ర అధ్యయనం చేయించాలని కేంద్రం సూచించింది. అంతర్రాష్ట్ర వివాదాలు పరిష్కరించిన తర్వాతే పర్యావరణ అనుమతుల కోసం మళ్లీ దరఖాస్తు చేయాలని స్పష్టం చేసింది.

రూ.81,900 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి నుంచి 200 టీఎంసీల వరద జలాలను రాయలసీమకు తరలించాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల సుమారు 80 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. అయితే కేంద్రం తొలి దశలోనే ప్రతిపాదనను వెనక్కి పంపడంతో ప్రాజెక్టు ముందడుగు తాత్కాలికంగా నిలిచిపోయింది.

## సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ నంబర్ 1

**మొదటిపేజీ తరువాయి**

అమలు, గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మాడ్యూల్ బాధితులకు తిరిగి నగదు ఇప్పించేందుకు మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ వినియోగం, సహ్యోగ్-సమన్వయ పోర్టల్ల వాడకం, సైబర్ క్రైమ్ హాట్‌స్పాట్‌ల పర్యవేక్షణ, సామర్థ్య పెంపుదల వంటి కార్యక్రమాల్లో కనబరిచిన అత్యుత్తమ పనితీరు ఆధారంగా తెలంగాణ ఈ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది.

దేశంలోనే తొలిసారిగా ఐ4జ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ పరిధిలోని కేంద్ర వేదికలను అత్యంత సమర్థవంతంగా వినియోగించుకుంటున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ప్రత్యేక ప్రశంసలు అందుకుంది.

ప్రజలు ఎలాంటి సైబర్ మోసానికి గురైనా వెంటనే 1930 నంబర్‌కు డయల్ చేయాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని టీజీసీఎస్‌బీ సూచించింది. ఫిర్యాదుల పరిష్కారం, నష్టపోయిన డబ్బును తిరిగి పొందడంలో బాధితులకు సహాయం చేసేందుకు ప్రత్యేకంగా 87126 65600 అనే హెల్ప్‌లైన్ నంబర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించింది. పోలీసింగ్‌లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం, సైబర్ బాధితులకు వేగంగా అండగా నిలవడం వంటి నిరంతర చర్యలే తెలంగాణకు ఈ ఘనతను సాధించిపెట్టాయి.

## యూపీఐపై ఛార్జీలకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్..

**మొదటిపేజీ తరువాయి**

లోక్‌సభ గురువారం మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఎలాంటి చర్చ లేకుండానే బిల్లు పాస్ అయింది.ప్రస్తుతం యూపీఐ సహా కొన్ని డిజిటల్ చెల్లింపులపై బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు మర్చంట్ డిస్కౌంట్ రేటు (ఎండీఆర్) వసూలు చేయకుండా చట్టపరమైన నిబంధన ఉంది. తాజా సవరణతో ఆ నిబంధన తొలగనుంది. దీంతో భవిష్యత్‌లో బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే అవకాశం ఏర్పడింది.ప్రస్తుతం ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ లావాదేవీలపై సేవా రుసుములు అమల్లో ఉండగా, యూపీఐకి మాత్రం మినహాయింపు ఉంది. కొత్త బిల్లుతో ఆ పరిస్థితి మారనుంది.అయితే ఈ ఛార్జీలు సాధారణ వినియోగదారులపై కాదు. నిర్దిష్ట పరిమితికి మించిన యూపీఐ లావాదేవీలు చేసే పెద్ద వ్యాపారులు, వ్యాపార సంస్థలకే వర్తించే అవకాశం ఉందని సమాచారం. డిజిటల్ చెల్లింపు వ్యవస్థను నిర్వహిస్తున్న బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు, మౌలిక సదుపాయాల సంస్థలకు ఆదాయం సమకూర్చడమే ఈ మార్పుల ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది.

ఛార్జీల శాతం, ఏ స్థాయి లావాదేవీలకు వర్తిస్తాయనే అంశాలపై కేంద్ర ప్రభుత్వం, నియంత్రణ సంస్థలు తర్వాత స్పష్టత ఇవ్వనున్నాయి.

## అసమానతలు ఉన్నంత కాలం రిజర్వేషన్లు కొనసాగాలి

**మొదటిపేజీ తరువాయి**

సామాజికంగా, ఆర్థికంగా ఎదిగిన వారు స్వచ్ఛందంగా ఆ ప్రయోజనాలను వదులుకోవాలని సూచించారు.ముంబైలోని నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో యువత అడిగిన ప్రశ్నలకు భగవత్ సమాధానాలు ఇచ్చారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఎంతకాలం కొనసాగాలనే ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. ఈ అంశాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ దృక్పథంలో చూడాలని అన్నారు.రిజర్వేషన్లు రాజకీయ కారణాలతో కాకుండా సామాజిక కారణాలతో అమల్లోకి వచ్చాయని భగవత్ చెప్పారు. సమాజంలో వివక్ష ఉన్నంత కాలం వాటి అవసరం ఉంటుందని తెలిపారు. సంక్షేమ చర్యలు నిజాయతీగా అమలు చేసి సామాజిక అసమానతలు తొలగించిన రోజే రిజర్వేషన్ల అవసరం కూడా తగ్గుతుందని అభిప్రాయపడ్డారు.రిజర్వేషన్ల ద్వారా ఇప్పటికే ఎదిగిన వారు తమ సమాజంలోని ఇంకా వెనుకబడిన వారికి అవకాశం కల్పించేలా కోటాను వదులుకోవాలనే ఆలోచనతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాంటి ఆలోచన ఇప్పటికే కొందరిలో కనిపిస్తోందని చెప్పారు. అలాంటి భావనను ప్రోత్సహించాలని సూచించారు.రిజర్వేషన్ల అమలును రాజకీయాలకు అతీతంగా చూడాలని భగవత్ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఈ అంశాన్ని వాడుకోవడం వల్ల సమాజంలో విభేదాలు పెరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. వాస్తవానికి సామాజిక ఐక్యత కోసం తీసుకొచ్చిన వ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు.ఇటీవల పలు రాష్ట్రాల్లో రిజర్వేషన్లపై చర్చ మళ్లీ మొదలైన వేళ భగవత్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# దేశవ్యాప్తంగా 'క్యా బోల్తీ పబ్లిక్?'

### కొత్త ఉద్యమానికి కాక్రోచ్ పార్టీ శ్రీకారం..

**ఢిల్లీ ఆగష్టు 6,(ప్రజావినికిడి):**

జంతర్‌మంతర్‌లో నీట్ ప్రశ్నాపత్రం లీక్‌లపై చేపట్టిన ఆందోళనల తర్వాత దేశవ్యాప్తంగా ప్రజల్లోకి వెళ్లాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిర్ణయించింది. సెప్టెంబర్ నుంచి 'క్యా బోల్తీ పబ్లిక్?' పేరుతో దేశవ్యాప్త ప్రచార కార్యక్రమం చేపడుతున్నట్లు పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దిప్కే ప్రకటించారు.

ఛత్రపతి శంభాజీనగర్‌లో జరిగిన రెండు రోజుల జాతీయ కోర్ కమిటీ సమావేశం ముగిసిన తర్వాత దీప్కే మీడియాతో మాట్లాడారు. విద్యార్థులు, యువత, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు.

దేశంలో విద్య పూర్తిగా వ్యాపారంగా మారిందని దిప్కే విమర్శించారు. మొదటి తరగతి ప్రవేశానికే రూ.లక్షల ఫీజులు, భారీ విరాళాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మధ్యతరగతి, ఉద్యోగ కుటుంబాలు పిల్లలను చదివించడం భారంగా మారిందన్నారు. ఉన్నత విద్య, కోచింగ్ పేరుతో తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్య ప్రతి ఒక్కరి హక్కని, అది అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నీట్ అక్రమాలపై జరిగిన ఆందోళనల్లో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారని దిప్కే గుర్తుచేశారు. దేశంలో నిరుద్యోగం కూడా అత్యంత కీలక సమస్యగా మారిందన్నారు. న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘంపై ప్రజల్లో విశ్వాసం దెబ్బతింటోందని వ్యాఖ్యానించారు. అధికారాన్ని ప్రశ్నించే స్వతంత్ర పాత్రను మీడియా పోషించాలని కోరారు.సీజేపీ ఎన్నికల్లో పోటీ చేయదని, ప్రజల హక్కుల పరిరక్షణ, పాలనలో సంస్కరణల కోసం ఒత్తిడి తెచ్చే శక్తిగా పనిచేస్తుందని దిప్కే స్పష్టం చేశారు.

# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

**మంచిర్యాలఆగష్టు 6,(ప్రజావినికిడి):**

సింగరేణి చరిత్రలో మరో మైలురాయి చేరింది. ఒడిశాలోని సింగరేణి నైనీ గని నుంచి తొలి బొగ్గు రైల్వే వ్యాగన్ తెలంగాణకు చేరింది. మంచిర్యాల జిల్లా జైపూర్ సింగరేణి థర్మల్

విద్యుత్తు కేంద్రానికి బొగ్గు రైలు చేరుకుంది. సింగరేణి అధికారులు రైలుకు ఘన స్వాగతం పలికారు. 59 వ్యాగన్ల ద్వారా 4 వేల టన్నుల జీ-10 గ్రేడ్ బొగ్గు వచ్చింది. ఈసందర్భంగా సింగరేణి యాజమాన్యం, కార్మికులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శు భాకాంక్షలు తెలిపారు. సింగరేణి చరిత్రలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైందన్నారు.మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి బొగ్గు చేరుకుంది. ఈ పరిణామపం పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. గురువారం ఈ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు నైనీ బ్లాక్ నుంచి బొగ్గు లోడ్‌తో రైల్వే వ్యాగన్ వచ్చింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. రాష్ట్రంలో విద్యుత్ లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. దేశ అవసరాలకూ సింగరేణి బొగ్గు కీలకమని గుర్తు చేశారు. కొత్త కోల్ బ్లాకుల కోసం ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. సింగరేణిని కాపాడుకుంటామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. నైనీ గనుల నుంచి బొగ్గు రాకతో సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు ఆ కొరత తీరిందని వివరించారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి రైలు వ్యాగిన్ చేరుకోగానే.. ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. 9 బాక్స్ వ్యాగన్లలో మొత్తం 4,000 టన్నుల జీ-10 రకం బొగ్గు ఒడిశాలోని నైనీ గని నుంచి గురువారం ఉదయం జైపూర్‌కు చేరుకుంది. సింగరేణి కాలరీస్ నుంచి 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా రాష్ట్రం వెలుపల ఉన్న గని నుంచి బొగ్గు ఉత్పత్తిని సాధించి సొంత థర్మల్ ప్లాంట్‌కు రవాణా చేయడం ఇదే తొలిసారి. ఈ ప్రాజెక్టు విజయవంతం కావడం వెనుక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు

భట్టి విక్రమార్క అలుపెరగని కృషి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. అనుమతుల సాధనలో ఎదురైన ఎన్నో అడ్డంకులను పటాపంచలు చేస్తూ ఈ విజయాన్ని సొంతం చేసుకున్నారని పేర్కొంది. అనుమతుల కోసం భట్టి విక్రమార్క స్వయంగా రెండుసార్లు ఒడిశా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. 2024 జులైలో ఒడిశా ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి, ఆటంకాలన్నీ తొలగించారని సర్కార్ స్పష్టం చేసింది. అనంతరం 2025 ఏప్రిల్ 16న నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తిని వర్చువల్ విధానంలో డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఆ శ్రమ ఫలితంగా నైనీ గని నుంచి బయలుదేరిన తొలి రైలు 1,131 కిలోమీటర్లు ప్రయాణించి తెలంగాణ గడ్డపైకి చేరుకుంది. 59 బాక్స్ వ్యాగన్ల ద్వారా ఏకంగా 4 వేల టన్నుల అత్యుత్తమ జీ-10 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు సింగరేణి థర్మల్ కేంద్రానికి చేరింది. కేంద్ర బొగ్గు శాఖ 2015 ఆగస్టు 13న సింగరేణికి కేటాయించిన ఈ నైనీ గని, మొత్తం 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ గని జీవితకాలం 36 సంవత్సరాలు కాగా, ఏడాదికి కోటి టన్నుల (10 మిలియన్ టన్నులు) ఉత్పత్తి సామర్థ్యంతో నడవనుంది. నైనీ నుంచి నాణ్యమైన బొగ్గు రాకతో తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిలో ఇకపై ఎలాంటి ఆటంకాలు ఉండవని, భవిష్యత్తు తరాలకు నిరంతర ఉచిత, నాణ్యమైన విద్యుత్ అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని స్పష్టమవుతోంది. సింగరేణి కీర్తి కిరీటంలో ఈ నైనీ బొగ్గు గని మరో వజ్రంగా నిలిచిపోనుంది.

# పంద్రాగస్టు నుంచి కొత్త రేషన్ కార్డులు

**మొదటిపేజీ తరువాయి**

**ఇవీ అర్హతలు**

తెల్ల రేషన్‌కార్డుకు ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలు ఖరారు చేసింది. వీటి ప్రకారం అర్హులను గుర్తిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షల లోపు ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయపన్ను చెల్లించే వారు అనర్హులు. కొత్తగా ఇచ్చే తెల్ల రేషన్‌కార్డుల్ని లామినేషన్ చేసి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్డుల ద్వారా ప్రభుత్వ సబ్సిడీలతోపాటు ఉచిత బియ్యం కూడా లభిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ సహా అన్ని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు తెల్ల రేషన్‌కార్డు తప్పనిసరి అయ్యింది. అలాగే ఆరోగ్య శ్రీ వైద్యసేవలకు కూడా తెల్ల రేషన్‌కార్డు తప్పనిసరి. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఆరోగ్య శ్రీ వైద్యసేవల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచిన విషయం తెలిసిందే. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు తెల్ల రేషన్‌కార్డునే ప్రామాణికంగా గుర్తిస్తున్నారు.

**సుదీర్ఘ నిరీక్షణ**

ముఖ్యంగా తల్లిదండ్రుల రేషన్‌కార్డులో పేర్లు ఉన్న ఎంతో మంది యువతీయువకులు పెళ్లిళ్లు చేసుకున్నారు.




వారంతా ఆయా కుటుంబాలతో వేరపడ్డారు. చిన్న కుటుంబాలకు కొత్త రేషన్‌కార్డులు కావాలని అభిలషిస్తున్నారు. పెండ్లిండ్లు చేసుకొని అత్తగారింటికి వెళ్లిన ఆడపిల్లల పేర్లు ఇప్పటికీ పుట్టింటి రేషన్‌కార్డుల్లోనే ఉన్నాయి. పేర్ల మార్పు, చేర్పులకు సవాలక్ష నిబంధనలు అడ్డుగా ఉండటంతో అందరికీ ఇబ్బందిగానే ఉంది. రేషన్‌కార్డులోంచి ఎవరిపేరన్నా తొలగిస్తే, మొత్తానికే కార్డు పోతుందనే భయంతో మరికొందరు అలాంటి ప్రయత్నాలు కూడా చేయలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కొత్త కుటుంబాలకు భరోసాను ఇస్తున్నది.

**గ్రామీణంలో..:**గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని కూలీలు, పట్టణాల్లో అద్దె ఇళ్లలో నివసించే కుటుంబాలు, కొత్తగా విడిపోయిన కుటుంబాలు, కొత్త పెళ్లిళ్లు జరిగిన జంటలు, ఇప్పటివరకు కార్డు లేని నిరుపేదలు కొత్త కార్డుల కోసం ఎక్కువగా ఎదురు చూస్తున్నారు. అలాంటి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పెద్ద ఊరటనిస్తోంది. వారికి రేషన్‌దుకాణాల ద్వారా సన్న బియ్యం ఇస్తున్నారు.

**15న సంగారెడ్డిలో ప్రారంభించనున్న సీఎం**

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కొత్తరేషన్‌కార్డుల్ని అందచేస్తున్నదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గురువారం తెలిపారు. ఆగస్టు 15న ఈ కార్యక్రమాన్ని సీఎం ఏ రేవంత్‌రెడ్డి సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభిస్తారని వివరించారు. ఆ వెంటనే అన్ని నియోజకవర్గాల్లో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) సమన్వయంతో జిల్లాల యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్న వారికి కొత్త కార్డులు ఇవ్వడంతో పాటు కొత్త దరఖాస్తుల్ని కూడా స్వీకరిస్తామని చెప్పారు. లబ్ధిదారుల జాబితాల (ఖరారు నుంచి కార్డుల ముద్రణ, (రవాణా, పంపిణీ కేంద్రాల ఏర్పాట్లు, ప్రజా సౌకర్యాలు, మీడియా ప్రచారం, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ వరకు అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారుల్ని ఆదేశించారు. కొత్త రేషన్‌కార్డులపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్టు మంత్రి జూపల్లి కృష్ణారావు ఓ ప్రకటనలో తెలిపారు.

---

# గోదావరి ప్రాజెక్టులకు సమాధి

**మొదటిపేజీ తరువాయి**

ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి ఈరోజు తెలంగాణ సీఎంగా ఉన్నారని విమర్శించారు. సిద్దిపేట ప్రాంతంతో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఎంతో అనుబంధం ఉండేదని హరీశ్ రావు అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ పోరాటం, జయశంకర్ సారు ఆరాటం వల్లే అని చెప్పుకొచ్చారు.గోదావరిలో 380 టిఎంసిల నీళ్లు కేసీఆర్ నాయకత్వంలో హక్కుగా సాధించామని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమం ముఖ్యంగా నీళ్ల కోసమే వచ్చిందని గుర్తుచేసిన హరీశ్ రావు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా ప్రాజెక్టులకు సంబంధించి ఒక్క అనుమతి కూడా తీసుకురాలేకపోయిందని దుయ్యబట్టారు. గతంలో 18 సార్లు జీఆర్ఎంబీ సమావేశాలు జరిగినప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించినా,ఆనాడు తెలంగాణ ప్రభుత్వం వాటిని తిప్పికొట్టి అన్ని అనుమతులు సాధించిందన్నారు. కానీ నేడు చరిత్రలో తొలిసారిగా గతంలో అనుమతులు వచ్చిన ప్రాజెక్టులను కూడా రద్దు చేసి, రివ్యూ చేయాలనే అంశాన్ని జీఆర్ఎంబీ అజెండాలో చేర్చడం శోచనీయమన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రాజెక్టులు, నీళ్లపై కనీస సోయి లేదని, ఇప్పటికైనా కళ్లు తెరిచి జీఆర్ఎంబీ అజెండాను మార్పించాలని, ప్రభుత్వం వద్ద చిత్తశుద్ధి ఉంటే ఆ సమావేశాన్ని తక్షణమే బహిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3 సంవత్సరాల్లో ఒక్క ప్రాజెక్ట్‌కు కూడా అనుమతి తీసుకోలేదని మాజీ మంత్రి విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోలేకపోతోందని ప్రశ్నించారు. సమ్మక్క- సారక్క ప్రాజెక్ట్‌కు హైడ్రాలజీ క్లియరెన్స్ వచ్చాక ప్రభుత్వం ఎందుకు వదులు కుంటుందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఃఖాఖ స్టేజ్ 2కు సమ్మక్క సారక్క నీళ్లు అవసరమన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మించే విషయంలో ఏపీ సర్కార్‌తో తెలంగాణ సర్కార్ లోపాయికారి ఒప్పందం చేసుకుందని హరీశ్ రావు ఆరోపించారు.జయశంకర్ సార్ తన జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పూర్తిగా త్యాగం చేశారని, కేసీఆర్ పోరాటం, జయశంకర్ సార్ ఆరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని హరీశ్ రావు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఎప్పుడూ పాల్గొనని, కనీసం 'జై తెలంగాణ' అని అనని వ్యక్తి ఈరోజు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి విమర్శించారు. గోదావరి, బనకచర్ల ప్రాజెక్టుల నిర్మాణంలో తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో లోపాయికారీ ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. మొదట అజెండాలో లేదన్నారని, ఆ తర్వాత ఢిల్లీ మీటింగ్‌లో చేర్చారని, సమావేశానికి హాజరుకామని చెప్పి వెళ్లి సంతకాలు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వం కోర్టులలో వేసిన పిటిషన్ల నిర్వహణ రాక అట్టర్ ఎ÷-లాప్ అయిందని, కనీసం రిట్ పిటిషన్ వేయడం కూడా ఈ ప్రభుత్వానికి రావడం లేదని ఎద్దేవా చేశారు.

# దిశ బిల్లు ఉపసంహారణ

**మొదటిపేజీ తరువాయి**

దిశ బిల్లు-2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు-2024లను ఉపసంహరించి.. మరింత పటిష్ఠ చట్టాల రూపకల్పనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కేబినేట్ అనంతరం వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. మున్సిపల్ భూముల లీజు గడువు పెంపునకు చట్టసవరణల ప్రతిపాదన, యూడీఏల పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. పాదచారుల భద్రత పాలసీ-2026, రెండు కొత్త ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు, కొత్త జిల్లాలకు 15 కొత్త డీఈవో పోస్టులు,

అమరావతి క్యాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్‌కు రూ.1002.49 కోట్లు కేటాయింపునకు క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ట్విన్ టవర్స్ నిర్మాణ బాధ్యతలను ఎల్అండ్‌టీకి అప్పగించేందుకు అంగీకారం తెలిపింది. అసెంబ్లీ, హైకోర్టు డిజైన్ల కోసం అదనపు నిధులు, అమరావతి భూ కేటాయింపులపై జీవోఎం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. 'అమరావతి ఐ' ప్రాజెక్టుకు రీ-టెండర్లకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏదుల ముస్తూరులో 19.55 ఎకరాలు ఎపిఐఐసికి బదిలీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. తిమ్మసముద్రంలో 13.45 ఎకరాలు సియుడిఎకు బదిలీ చేసేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. కొత్త జిల్లాలకు అనుగుణంగా యుడిఎ పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని, వాటి సంఖ్య 21 నుంచి 23కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కండలేరు నుంచి పరిశ్రమల క్లస్టర్‌కు నీటి సరఫరాకు కేబినెట్ ఆమోద ముద్ర వేసిందన్నారు. విజయవాడ ఆటోనగర్ కాలనీవాసులకు జఆ÷ూ హక్కులను క్రమబద్ధీకరిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. 400 హౌసింగ్ యూనిట్ల భూ సమస్యకు కేబినెట్‌లో పరిష్కారం చూపామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ భూ వివాదాల పరిష్కారానికి సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అమరావతి 'ఐ' ప్రాజెక్టుకు సవరించిన టెండర్లకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఎత్తైన అమరావతి ఐ నిర్మాణానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు 'ఆమ్నిబస్ చట్టం-2026' చట్టాన్ని తీసుకొచ్చామని, పెట్టుబడులకు అడ్డంకుల తొలగింపే ఆమ్నిబస్ చట్టం లక్ష్యమని పార్థసారథి స్పష్టం చేశారు. కుప్పం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు ప్రత్యేక పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. డి-ఫామ్ లేని సాగుదారులకు ఎకరాకు రూ.12.44 లక్షల పరిహారం అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. అమరావతిలో 47 అంతస్తుల ట్విన్ టవర్స్ నిర్మాణానికి ఆమోదం లభించిందని, ట్విన్ టవర్స్‌లో కార్పొరేట్, క్వాంటమ్ సంస్థలకు అవకాశం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. హైకోర్టు భవనం రీ-డిజైన్ ప్రతిపాదనకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఏపీ పిపిపి పాలసీ-2026కు మంత్రిమండలి నుంచి ఆమోదం ముద్ర పడినట్లు చెప్పారు. ఖఖఖ ప్రాజెక్టులకు రూ.1,500 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం సమావేశంలో నిర్ణయించినట్లు వెల్లడించారు. భారీ పెట్టుబడుల ఆకర్షణే కొత్త పిపిపి పాలసీ లక్ష్యమని తెలిపారు. మోతడకలో 2,344 ఎకరాల్లో ల్యాండ్ పూలింగ్‌కు ఆమోద ముద్ర పడిందన్నారు. హైస్పీడ్ రైలు, ఇన్నర్ రింగ్ రోడ్డుకు భూముల సమీకరణకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 7 ఆగస్టు 2026

# దూసకల్ గ్రామంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ మహోత్సవం






**షాద్ నగర్,(ప్రజావినికిడి):** ఫరూఖ్‌నగర్ మండలం దూసకల్ గ్రామంలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా, నిర్వహించారు. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు జరిగిన ఈ మహోత్సవానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారుభక్తి భావంతో మహిళలు సంప్రదాయ బోనాలను సమర్పించగా.. డప్పు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు, తొట్టేలాటి సాంస్కృతిక కార్యక్రమాలతో దూసకల్ గ్రామం మొత్తం ఆధ్యాత్మిక ఊరికింపు సంతరించుకుందిచిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని బోనాల సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక వర్షాలు బాగా పడి,పాడి పంటలు మరియు ప్రతి కుటుంబం కృపాకటాక్షాలు దూసకల్ గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల ఐకమత్యం గ్రామ అభివృద్ధికి ఎంతో ముఖ్యమని, ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.బోనాల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ ఎంపీటీసీ,వార్డు సభ్యులు,యువ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు

# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో రెండు హైమాక్స్ లైట్ల ఏర్పాటు





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** ఫరూక్ నగర్ మండల పరిధిలోని మెల్లగూడ గ్రామ పంచాయతీ పరిధిలో గల కొంగగూడ అలాగే కలోని తాండాలలో స్థానిక ప్రజల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా,తన సొంత నిధులతో రెండు అత్యాధునిక హై మాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించారు.తమ సమస్యను విని సొంత ఖర్చులతో లైట్లను ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి మెల్లగూడ గ్రామ పంచాయతీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నిన్న బుధవారం రాత్రి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గ్రామస్తుల సమక్షంలో హైమాక్స్ లైట్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంగా రవినాయక్,ఉపసర్పంచ్ పాత్లావత్ రాజు,కౌన్సిలర్ రఘునాథ్ యాదవ్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,మాజీ సర్పంచులు పాపిరెడ్డి గూడ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,వెంకన్నగూడ లక్ష్మణ్ నాయక్,ఇన్ముల్ నార్వ అజయ్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు, మెల్లగూడ వార్డ్ సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ జన్మదిన సందర్భంగా..
# శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..






**షాద్ నగర్,(ప్రజావినికిడి):** షాద్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు త్రిప్పిశెట్టి కరుణాకర్ జన్మదిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కరుణాకర్‌కు శాలువా కప్పి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సులోచన కృష్ణారెడ్డి,షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ కార్యదర్శులు పాల్గొని కరుణాకర్‌కు శుభాకాంక్షలు తెలియజేసి ఆయురారోగ్యాలు,మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# శ్రీ బంగారు పోచమ్మ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):** మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని జడ్జెస్ కాలనీ ఫేస్ వన్ నందు శ్రీ బంగారు పోచమ్మ రేణుక ఎల్లమ్మ దేవాలయం కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి దేవాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ కు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఘన నివాళి



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):** తెలంగాణ సిద్ధాంతకర్త,ప్రముఖ విద్యావేత్త,ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మేధోబలంగా నిలిచిన ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జీవితాంతం అంకితభావంతో కృషి చేశారని,ఆయన చూపిన మార్గం భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం,హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన అందించిన మేధోపరమైన మార్గదర్శకత్వం,త్యాగం,నిబద్ధత ఎప్పటికీ మరువలేనివని తెలిపారు.జయశంకర్ సార్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,అందోజు సత్యంచారి,పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులు అదేవిదంగా స్థానిక ప్రజలు పాల్గొని జయశంకర్ సార్‌కు ఘన నివాళు లర్పించారు.

# జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**ఎల్బీనగర్,ఆగస్ట్ 6,(ప్రజావినికిడి):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92 వ జయంతి వేడుకలు ఎల్బీనగర్ మహనీయుల కుడలిలో విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే తో కలిసి విశ్వబ్రాహ్మణ నాయకులు,విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్ మోహన్,ఎల్బీనగర్ సంఘం అధ్యక్షుడు ఆందోజు శ్రీనివాస చారి జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి సైద్ధాంతిక బలాన్ని అందించిన మహనీయుడు జయశంకర్ అని అన్నారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటి చెప్పడంలో, ఉద్యమానికి దిశానిర్దేశం చేయడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవని పేర్కొన్నారు.తన జీవితమంతా తెలంగాణ ప్రజల హక్కులు, అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం అంకితం చేసిన గొప్ప విద్యావేత్త, మేధావి అని ఉద్యమకారుడు జయశంకర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సుంకోజు కృష్ణమాచారి, అందోజు సత్యం చారి,పులిగిల్ల శ్రీనివాసాచారి, పగిడోజు వెంకటేశ్వర్ల చారి,ఆందోజు దయానంద్ చారి,యాదగిరి చారి,రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు నాగోజు రామాచారి, పర్వతం శ్రీనివాస్ ఆచారి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొండోజు వేణుగోపాల్ చారి, నియోజకవర్గ కోశాధికారి బొల్లోజు నరసింహ చారి,నెలోజు శల్వాచారి, మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు రాపల్లి కృష్ణమాచారి, వెలకుర్తి చంద్రశేఖరాచారి, పడకంటి వెంకటాచారి, ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కోశాధికారులు ఉద్యమకారులు పాల్గొన్నారు.




# ఆఫ్రికా దేశాల అధిపతులతో భవిష్యత్ కార్యాచరణపై
## విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ చర్చలు..



**హిమాయత్ నగర్,(ప్రజావినికిడి):** కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఆగస్టు 5న జాతీయ రాజధానిలో నిర్వహించిన ఆఫ్రికా డే2026 వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారతదేశానికి గుర్తింపు పొందిన ఆఫ్రికా దేశాల మిషన్ అధిపతులు, దౌత్యవర్గానికి చెందిన సీనియర్ ప్రతినిధులతో సమావేశమై, భారత్–ఆఫ్రికా సంబంధాల భవిష్యత్ కార్యాచరణ (రోడ్‌మ్యాప్)పై తన దృష్టికోణాన్ని పంచుకున్నారు. భారత్,ఆఫ్రికా ఖండం మధ్య వ్యూహాత్మక, ఆర్థిక,రక్షణ రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది.భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, సభను ఉద్దేశించి మాట్లాడిన కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ భారత్–ఆఫ్రికా భాగస్వామ్యానికి ఉన్న బలమైన భావజాల, చారిత్రక పునాదులను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వలస పాలన కాలంలో మా పరస్పర చరిత్రకు మరో విషాదకరమైన కోణం ఏర్పడింది. ఆ కాలంలో భారత్,ఆఫ్రికా ప్రజలు ఇద్దరూ వలసవాద అణచివేతను అనుభవించారు. స్వాతంత్ర్యం, మానవ గౌరవం కోసం జరిగిన ఉమ్మడి పోరాటంలో భారత్,ఆఫ్రికా కలిసి నిలిచాయన్నారుఆ బంధం నేటికీ అదే బలంతో కొనసాగుతోందని పేర్కొన్నారు.డాక్టర్ ఎస్. జైశంకర్ మాట్లాడుతూ, భారత్ ప్రస్తుతం ఆఫ్రికాకు అతిపెద్ద వాణిజ్య, పెట్టుబడి భాగస్వామ్య దేశాల్లో ఒకటిగా నిలిచిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన కీలక గణాంకాలను వెల్లడిస్తూ, భారత్–ఆఫ్రికా ద్వైపాక్షిక వాణిజ్యం 93 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరుకుందని, అలాగే ఆఫ్రికాలో భారతదేశం చేసిన మొత్తం పెట్టుబడులు 80 బిలియన్ అమెరికన్ డాలర్లను దాటాయని తెలిపారు.

# వివిధ రాజకీయ పార్టీలతో ఆర్డీఓ సమావేశం
### ఓటర్ల జాబితాలు పంపిణీ..
### పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణపై చర్చించిన ఆర్డీఓ సరిత



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** షాద్‌నగర్ ఆర్డీఓ ఎన్ఆర్ సరిత తమ కార్యాలయంలో గురువారం ఉదయం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం విజయవంతంగా నిర్వహించారు.సమావేశానికి షాద్‌నగర్ డివిజన్ పరిధిలోని అన్ని రాజకీయపార్టీలప్రతినిధులు,అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆబ్సెంట్,షిఫ్టెడ్, డెత్,డబుల్ ఎలెక్టర్లకు సంబంధించిన జాబితాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు.అలాగే,సంబంధిత జాబితాలను రాజకీయ పార్టీల వాట్సాప్ గ్రూపుల్లో కూడా షేర్ చేసినట్లు అధికారులు తెలిపారు.సమావేశంలో పోలింగ్ స్టేషన్ల (హేతుబద్ధీకరణ)అంశంపై కూడా విస్తృతంగా చర్చించారు. కేశంపేట మండలంలో రెండు కిలోమీటర్లకు పైగా దూరంలో ఉన్న నాలుగు పోలింగ్ స్టేషన్లకు సంబంధించి కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటును ప్రతిపాదించారు. చౌదర్‌గూడ, కొత్తూరు మండలాల్లో ఓటర్ల సంఖ్య 1,200 దాటిన కారణంగా ఒక్కో కొత్త పోలింగ్ స్టేషన్‌ను ప్రతిపాదించారు.ఫరూక్‌నగర్ మండలంలో రెండు కిలోమీటర్లకు పైగా దూరంలో ఉన్న ప్రాంత ప్రజల సౌకర్యార్థం మరో కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదన చేసినట్లు వివరించారు.ఈ సమావేశంలో చర్చించిన అంశాలను ప్రజలకు విస్తృతంగా చేరవేసేందుకు ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సహకరించాలని షాద్‌నగర్ ఆర్డీఓ (ఈఆర్ఓ)ఎన్నికల నమోదు అధికారి విజ్ఞప్తి చేశారు.

# ఆచార్య జయశంకర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిస్వార్థంగా పనిచేసిన ఆచార్య జయశంకర్ మాత్రమేనని అన్నారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను పట్టణంలోని మండల పరిషత్ ముందు గల ఆయన విగ్రహం వద్ద గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆనాడు మహాత్మా గాంధీ,సుభాష్ చంద్రబోస్ లాంటి నాయకులు కేవలం ప్రజల కోసమే పనిచేసి వారి ప్రాణాలను సైతం అర్పించాలని,వారు రాజకీయంగా ఎలాంటి పదవులు కూడా ఆశించలేదని గుర్తు చేశారు.అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో కూడా ఎలాంటి పదవులు పొందకుండా ఆచార్య జయశంకర్ తన చివరి రోజు వరకు తెలంగాణ కోసం పోరాటం చేశారని అన్నారు. అలాంటి జయశంకర్ జాతిపిత అవుతాడు తప్ప ముఖ్యమంత్రి పదవులు చేపట్టి రాష్ట్రాన్ని నిలువెల్లా దోచుకొని, కుటుంబాలకు పదవులు ఇచ్చి వేల కోట్లు సంపాదించిన కేసీఆర్ జాతిపిత ఎలా అవుతాడని ప్రశ్నించారు.తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టి ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో జయశంకర్ పోషించిన పాత్ర అత్యద్భుతమని అన్నారు. యువతను,విద్యార్థులను ఉద్యమం వైపు నడిపించడంలో జయశంకర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు.శ్రీకాంతాచారి లాంటివాళ్ళు ప్రాణాలు అర్పిస్తేనే తెలంగాణ వచ్చిందని, తెలంగాణ ఇవ్వాలమ్మ అంటూ వారు చనిపోయిన తీరును చూసి చెల్లించిన సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు.ఆచార్య జయశంకర్ వల్లనే తెలంగాణ వచ్చినప్పటికీ కొంతమంది రాజకీయ నాయకులు తన ఘనకారంగా చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు,జేఏసీ నాయకులు కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం,వైస్ చైర్మన్ అందే మోహన్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం కోఆర్డినేటర్ రఘు నాయక్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి. వెంకట్ రాంరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,కౌన్సిలర్ రాజు నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నల్లమోనీ శ్రీధర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్,కాంగ్రెస్ పార్టీ నేతలు,జేఏసీ నాయకులు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవుని బండ తండా గ్రామంలో గ్రామసభ

## -అనంతరం ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేసిన సర్పంచ్





**ఫారుక్ నగర్,(ప్రజావినికిడి):** మండలం లోని దేవునిబండ తండా గ్రామపంచాయతీ లో సర్పంచ్ శ్రీను నాయక్ అధ్యక్షతన ఈరోజు జరిగిన గ్రామ సభలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులు యువకులు పాల్గొని మాట్లాడుతూ, వర్షాకాలం కారణంగా మన ఇంటి ఆవరణలో మొలచిన పిచ్చి మొక్కలు పికి శుభ్రం చేసుకోవాలి మురుగు కాలువలు దుర్వాసన రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామంలో పలు అభివృద్ధి అంశాల పై చర్చించి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ని సూచించారు. సర్పంచ్ శ్రీను నాయక్ తప్పకుండా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ శ్యామ్ లాల్,కార్యదర్శి గీతా,వార్డు సభ్యులు శమంత సుధాకర్ అంగన్వాడీ టీచర్ సుమతి,ఆశ వర్కర్లు లలిత,యువకులు ఈశ్వర్, రమేష్,శివ, సురేష్,పవన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త..



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):** తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ చూపిన దార్శనికత, చేసిన ఉద్యమం, అందించిన స్ఫూర్తి తెలంగాణ ప్రజలకు ఎల్లప్పుడూ మార్గదర్శకమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆయన చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.తెలంగాణ సమాజం ఆయన సేవలను ఎన్నటికీ మరువదని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు సల్వ చారి తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయాలే తెలంగాణకు ఆదర్శం

## షాద్‌నగర్‌లో ఘనంగా తొలి జయంతి వేడుకలు.. - వై.రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో నివాళి



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన గొప్ప ప్రజానాయకుడు,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి తొలి జయంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళికార్యక్రమంనిర్వహించారుషాద్‌నగర్ బీఆర్ఎస్ సీనియర్ నేత వై.రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి సాధారణ రైతు కుటుంబం నుంచి ఎదిగి ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన నాయకుడని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ ప్రారంభ దశ నుంచే కేసీఆర్ నాయకత్వాన్ని విశ్వసించి గులాబీ పార్టీలో చేరి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని తెలిపారు. ఉద్యమ సమయంలో ప్రజలను చైతన్యపరుస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అవిశ్రాంతంగా శ్రమించారని గుర్తుచేశారు. 2001లో నల్లబెల్లి జడ్పీటీసీగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన పెద్ది సుదర్శన్ రెడ్డి,అనంతరం తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్‌గా సమర్థవంతంగా సేవలందించారని 2018లో నర్సంపేట ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచి రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి,ఐప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన సరళ జీవనం,ప్రజలతో మమేకమయ్యే స్వభావం,సేవా దృక్పథం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శమని అన్నారు.పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయాలను ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని, ప్రజాసేవనే పరమావధిగా భావించి పనిచేయాలని వై రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాల్ నాయక్,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మి,పార్టీ అధ్యక్షులు నటరాజన్,లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, శారద శేఖర్,జయలక్ష్మి కిషోర్,గౌస్ జానీ,పిన్నమోని గోపాల్,ఎస్పీ శివ,మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి,జూపల్లి శంకర్, యుగంధర్, కానుగు అంతయ్య, శ్రీనివాస్ గౌడ్,నంద కిషోర్,చిన్న యాదగిరి,
సర్పంచ్ జెట్ట కుమార్,మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి,శ్రవణ్ పట్వారీ, నాయకులు నక్కల వెంకటేష్, బిక్షపతి,భాను శర్మ,నందిగామ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్ లోని శుభం కన్వెన్షన్ సెంటర్ లో యెహోవా సాక్షుల మూడు రోజుల ప్రాదేశిక సమావేశము..





**నాగోల్,(ప్రజావినికిడి):** యెహోవా సాక్షుల మూడు రోజుల ప్రాదేశిక సమావేశము శుక్రవారం నాగోల్ లోని శుభం కన్వెన్షన్ హాల్ లో ప్రారంభ మైనవి.ఉదయం 9:20 ని. ప్రారంభమై సాయంత్రం 3:45 కు ముగుస్తాయి. ఈ సమావేశ థీమ్"శాశ్వతంగా ఉండే సంతోషం". ఈ సమావేశానికి హైదరాబాద్, తెలంగాణ ప్రాంతాలనుండి దాదాపు 2500 మంది హాజరవుతారు. ఈ రోజుల్లో ప్రజలందరికీ సంతోషం కరువైంది. అందుకే అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నారు.ఈ సంవత్సర సమావేశ అంశం సంతోషం ఎలా పొందవచ్చు.? సంతోషంగానే ఎలా ఉండవచ్చు? అనే విషయాలను చర్చిస్తుంది. హాజరైన వాళ్ళందరూ నిజమైన సంతోషాన్ని తెలుసుకుంటారు అది భవిష్యత్తు పైన నమ్మకం కలిగేలా చేస్తుంది. ఈ సమావేశం లో వీడియో ప్రెసెంటేషన్స్ కూడా ఉన్నాయి అని యెహోవా సాక్షుల రీజినల్ స్పోక్స్ మాన్ కె. వినోద్ కుమార్ అన్నారు.ఈ సమావేశాలు ఆగష్టు 7నుండి 9 ఆదివారం వరకూ జరుగుతాయి..

# ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి






**షాద్ నగర్,(ప్రజావినికిడి):** తెలంగాణ ఆటగా.. పాటగా.. ఉద్యమ గీతంగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు గద్దర్ అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రశంసించారు.గద్దర్ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ వద్ద ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్దాల కాలంగా తన పాటతో ప్రజల్లో చైతన్యాన్ని నింపుతూ తెలంగాణ ఉద్యమంలో కూడా పాటల ద్వారా ప్రజా చైతన్యం తెచ్చి నిరంతరం జనం కోసమే పని చేసిన నిస్వార్థ నాయకుడు గద్దర్ అని కొనియాడారు.నక్సలైట్ గా ముద్ర వేసినా,బుల్లెట్లను శరీరంలోకి దించిన అదరక, బెదరక ఎన్నో ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోసారని అన్నారు.ఆయన సేవలను గుర్తించినందుకే సినీ కళాకారులకు ఇచ్చే పురస్కారాలకు (గద్దర్ అవార్డులు)అని సీఎం రేవంత్ రెడ్డి నామకరణం చేశారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ను అధికారంలోకి వస్తే చూడాలని ఆయన ఎంతో ఆశించారని,కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాకముందే ఆయన వెళ్లిపోవడం బాధాకరమని అన్నారు.నిస్వార్థ నాయకుడిగా నిరంతరం ప్రజల కోసమే పని చేసిన ఆయన పేరు ఎప్పటికీ చిరస్థాయిగా గుర్తుండిపోతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,జేఏసి నేతలు, తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొ.ఆచార్య జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన మహేశ్వరం నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ప్రతినిధులు





**మహేశ్వరం, ఆగష్టు6,(ప్రజావినికిడి):** మన తెలంగాణ ముద్దుబిడ్డ తెలంగాణ సిద్ధాంత కర్త,తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు సమర్పించడం జరిగింది.జిల్లెలగూడ మహేశ్వరం నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆఫీస్,అలాగే బాలాపూర్ చౌరస్తా వద్ద అదేవిదంగా ఎల్బీనగర్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం మహేశ్వరం నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు బ్రహ్మశ్రీ రాయపల్లి కృష్ణమాచారి ఆధ్వర్యంలో గౌరవ సలహాదారుడు బ్రహ్మశ్రీ అందొజు దయానందా చారి,గౌరవ సలహాదారుడు బ్రహ్మశ్రీ పానగంటి అంజయ్య చారి, ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ పిరంగి స్వర్ణాచారి కోశాధికారి బాణాల ఏడుకొండలా చారి ఉపాధ్యక్షుడు పర్వతగిరి ఉపేంద్ర చారి, కమిటీ సభ్యులు నారోజు కొండలచారి, తల్లోజు రాఘవ చారి,వడ్ల నరేందర్ చారి, ముత్తోజు మహేష్ చారి,ప్రచార కార్యదర్శి శ్రీ తల్లోజు రవీంద్రా చారి,గౌరవ సభ్యులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు.

# పోచంపల్లి గ్రామంలో రూ.82 లక్షల సిఎంసి నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బహదూర్‌పల్లి 294వ డివిజన్ పరిధిలోని పోచంపల్లి గ్రామంలో ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న రోడ్లు,డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో సిఎంసి నిధుల నుంచి రూ.82 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గురువారం రోజు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. మంజూరైన పనుల్లో సురక్ష గ్రీన్ మెడోస్ రోడ్డు అభివృద్ధికి రూ.20 లక్షలు, గాయత్రీ ఇండస్ట్రీస్ 66 నుండి హోలీ చైల్డ్ స్కూల్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షలు, మేడ్చల్ రోడ్డు నుండి గాయత్రీ నగర్ కాలనీ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.32 లక్షలు, యూజీడీ పనులకు రూ.15 లక్షలు కేటాయించారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, డివిజన్‌లోని ప్రతి కాలనీ,ప్రతి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులను కూడా తీసుకువస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్,డిసిసి వైస్ ప్రెసిడెంట్ అమరం ముత్యం రెడ్డి,మాజీ సర్పంచ్ రామగౌడ్, మహాదేవపురం డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సాధుయాదవ్, డివిజన్ అధ్యక్షుడు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, మాజీ వార్డు సభ్యుడు తిరుపతి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ నాయకులు సదానంద్,కాలనీ నాయకులు కిషన్ రెడ్డి,ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# షాద్‌నగర్ పట్టణంలో అత్యంత వైభవంగా బోనాల తొట్టెల ఊరేగింపు

## పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు అదేవిదంగా వైభవంగా సాగిన తొట్టెల ఊరేగింపు కార్యక్రమాలలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక కాలంలో ఎన్ని మార్పులు వచ్చినా,మన సనాతన ఆచారాలను,సంస్కృతిని కాపాడుకుంటూ రావడం మన అందరి బాధ్యతని,మన పూర్వీకులు మనకు అందించిన సనాతన సాంప్రదాయాల వైభవానికి బోనాల పండుగ,తొట్టెల ఊరేగింపులే నిలువెత్తు ప్రతీకలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు అనితా రఘునాథ్ యాదవ్ బి.ఎస్ సుధీర్,జిటి శ్రీను,ఎస్పీ శివ,పోమాలపల్లి సర్పంచ్ భూపాల్ రెడ్డి,మాజీ సర్పంచులు యారం శేఖర్ రెడ్డి,శేఖర్ పంతులు,కంటెస్టెడ్ కౌన్సిలర్ రాజేందర్ సింగ్,బీఆర్ఎస్ నాయకులు మురళి,బంకు శ్రీను,భారత్, శ్రీనివాస్,నిజాం, ఆజ్జు,కాలానివాసులు, యూవకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి నేత నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

## బీజేపీ నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు..



**షాద్‌నగర్,ఆగస్టు 6:(ప్రజావినికిడి):**
భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన నేటి ఉదయం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు,
అనుగ్రహం,రాష్ట్ర ప్రజలపై ఉండాలని వర్షాలు సమృద్ధిగా కృషి రైతులు పాడిపంటలతో సుఖ సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం షాద్‌నగర్ పట్టణం లోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.లో అభిమానులు,
పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.
ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు కార్యక్రమంలో పాల్గొని శ్రీ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిని ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరం ఏర్పాటు బిజెపి నేత నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా,పలువురు యువకులు,పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా రక్తదానం చేశారు. గత అనేక సంవత్సరాలుగా రక్తదాన కార్యక్రమాల్లో భాగస్వాములవుతూ వస్తున్న ఆత్మీయ మిత్రులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. సత్యశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించగా,
సమాజానికి సేవ చేయాలనే సంకల్పాన్ని అభిమానులు చాటిచెప్పారు. అదేవిధంగా వివేకానంద కళాశాలలో 51 మొక్కలను నాటగా, జన్మదినాన్ని పురస్కరించుకుని వందల సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.
ఈ సందర్భంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ, సేవా కార్యక్రమాల నిర్వహణలో భాగస్వాములైన అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు శ్రీ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు యువతలో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని,భవిష్యత్తులో కూడా ప్రజాసేవకు అంకితభావంతో ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు అందె బాబయ్య, అశోక్ గౌడ్, మహేందర్ రెడ్డి, మచ్చ సుధాకర్,వెంకటేష్ గుప్తా,డా. విజయ్ కుమార్, ప్యాట అశోక్, పి.కృష్ణ రెడ్డి,మల్చలం మురళి,చెట్ల వెంకటేష్,శ్రీనివాస్ చారి,హరీష్ ముదిరాజ్ తదితరులు మాట్లాడుతూ,శ్రీ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి గత 36 సంవత్సరాలుగా సిద్ధాంతం కోసం నిరంతరం పనిచేస్తూ బీజేపీ పార్టీని బలోపేతం చేసిన నాయకుడని కొనియాడారు. యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పామూరు విష్ణువర్ధన్ రెడ్డి,నరసింహ గౌడ్,ఇస్నత్ శ్రీనివాస్, వెంకటేష్,నరసింహ ,మోహన్ సింగ్,రణధీర్, లక్ష్మీకాంత్ రెడ్డి, సురేష్,రాజు,అరవింద్, శివలింగం రమేష్,బోయ కూర్మయ్య సురేశ్,ఆంజీ అనిల్ హరీష్ తదితర పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**విద్యార్థుల మధ్య ఘనంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు**
బీజేపీ నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వివేకా నంద కళాశాల లో విద్యార్థుల మధ్య సేవా కార్యక్రమంగా నిర్వహించారు.
గురుకుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటడంతో కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు ప్రేరణగా నిలిచింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు అందె బాబయ్య,ప్యాట అశోక్,కళాశాల డైరెక్టర్ వి.విజయ్ కుమార్,మల్చలం మురళి, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,గత అనేక సంవత్సరాలుగా తన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**సత్యసత్యశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో**
నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సత్యశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెట్లపల్లి వివేకానంద కళాశాలలో 50 మొక్కలను నాటడం జరిగింది.
గత పది సంవత్సరాలుగా వందల సంఖ్యలో మొక్కలను నాటి,వాటిని సంరక్షించి పెంచుతున్నట్లు పేర్కొన్నారు.
చెట్లు పర్యావరణ సమతుల్యతకు అత్యంత అవసరమని,
కాలుష్య నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, ఇతర శుభకార్యాల సందర్భంగా మొక్కలు నాటే అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన "ఏక్ పెడ్ మాం కే నామ్" పిలుపును స్ఫూర్తిగా తీసుకొని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# అరవింద్ కుటుంబానికి అండగా తార్నాక టూవీలర్ మెకానిక్‌లు

## ఆపదలో ఆదుకున్న ఆటోమొబైల్ అసోసియేషన్ -రూ.55 వేల ఆర్థిక సాయం.. రెండు నెలల రేషన్ అందజేత





**సికింద్రాబాద్ (ప్రజావినికిడి):**
కష్టకాలంలో అండగా నిలవడమే నిజమైన మానవత్వానికి నిదర్శనమని నిరూపించారు తార్నాక టూవీలర్ మెకానిక్ ఆటోమొబైల్స్ అసోసియేషన్ సభ్యులు. గత నెల 20వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అరవింద్ కుటుంబాన్ని ఆదుకునేందుకు అసోసియేషన్ సభ్యులు ముందుకు వచ్చారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న అరవింద్ తల్లికి తమ వంతు సహాయాన్ని అందించి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. అరవింద్ మృతితో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిన పరిస్థితిని గుర్తించిన తార్నాక టూవీలర్ అసోసియేషన్ సభ్యులు, హెచ్ఎంఆర్ అసోసియేషన్ సహకారంతో ఆ కుటుంబానికి అండగా నిలిచారు. రూ.55 వేల ఆర్థిక సాయంతో పాటు రెండు నెలలకు సరిపడా రేషన్‌ను అరవింద్ కుటుంబ సభ్యులకు అందజేశారు. హెచ్ఎంఆర్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ కుమార్,తార్నాక టూవీలర్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సింగరావు, వైస్ ప్రెసిడెంట్ యూసుఫ్ బై చేతుల మీదుగా ఈ సహాయాన్ని అరవింద్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులను పరామర్శించి, జరిగిన విషాదం పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. కేవలం వ్యాపార సంబంధాలకే పరిమితం కాకుండా తోటి మెకానిక్ కుటుంబానికి కష్ట సమయంలో అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. సాటి కార్మికుడి కుటుంబం కన్నీటిలో ఉన్నప్పుడు పట్టించుకోకుండా పక్కకు తప్పుకోవడం కాదు..ఆ కన్నీటిని తుడవడానికి ముందుకు రావడమే నిజమైన సంఘీభావమని అసోసియేషన్ సభ్యులు చాటి చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ భీమ్ రెడ్డి, ట్రెజరర్ శంకర్, లక్ష్మణ్తో పాటు తార్నాక టూవీలర్ అసోసియేషన్‌కు చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు. అరవింద్ కుటుంబ సభ్యులకు భవిష్యత్తులోనూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు భరోసా కల్పించారు. ఆపదలో ఆదుకున్న చేతులు.. అరవింద్ కుటుంబానికి కొండంత అండగా నిలిచాయి. మెకానిక్‌ల మధ్య ఉన్న ఐక్యత, మానవత్వం, పరస్పర సహకారానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది.

# బోనాల పండుగ శాంతియుతంగా జరుపుకోవాలి : ఏసీపి శశాంక్ రెడ్డి..





**సికింద్రాబాద్, (ప్రజావినికిడి):**
బోనాలు పండుగ సందర్భంగా లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని టెంపుల్స్ యొక్క నిర్వాహకులు, పెద్దలతో లాలగూడా పోలీస్ స్టేషన్ లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బోనాల పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆర్గనైజర్స్ కు సూచనలు చేశారు. నిర్వాహకులు కూడా కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. లాలాగూడలో నిర్వహించబోయే బోనాల పండుగ సందర్భంగా ప్రతి టెంపుల్ వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. పలహారం బండ్ల ఊరేగింపు సందర్భంలో డీజే లకు అనుమతి లేదని ఆర్గనైజర్స్ ఫలహారం బండ్ల ఊరేగింపుకు బాధ్యత వహించవలసిన అవసరం ఉంటుందని రాత్రి పది గంటల తర్వాత సౌండ్ పొల్యూషన్ లేకుండా చూసుకొనవలెనుఏవైనా చిన్న చిన్న సంఘటనలను జరిగిన చో ఆర్గనైజర్స్ వాటిని అక్కడికక్కడే పరిష్కరించవలెను. పోలీసు శాఖ తరపున ప్రజలకు అసౌకర్యం జరగకుండా చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు గాని, ప్రజలు కానీ ఏదైనా ఇబ్బందులు ఉంటే ముందే పోలీసు వారికి తెలియజేస్తే సమస్యలను పరిష్కరించడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు బోనాల పండుగ సందర్భంగా పోలీస్ శాఖతో సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి లాలాగూడ ఇన్స్పెక్టర్ రవి కిరణ్,ఎస్ఐ అమర్ సింగ్ సిబ్బంది,స్థానిక నాయకులు పాలకూర శ్రీనివాస్ గౌడ్, సునీల్ ముదిరాజ్, హంసరాజ్, కిషోర్ యాదవ్, మల్లికార్జున్, అమర్,మహేష్, ప్రవీణ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టొనిగూడ,కమ్మధానం గ్రామాలలో బోనాల మహోత్సవం లోపాల్గొని

## అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**షాద్ నగర్ నియోజకవర్గంలోని పుట్టొనిగూడ,కమ్మధానం గ్రామాలలో బోనాల మహోత్సవ కార్యక్రమాలలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, నగరాలు,గ్రామాలు అనే తేడా లేకుండా ప్రజలందరినీ ఒకేతాటిపైకి తెచ్చే భక్తి,ఐక్యత మరియు సామాజిక స్ఫూర్తి ఈ బోనాల పండుగలో కనిపిస్తుందని ఆయన స్పష్టం చేశారు. శ్రావణమాస ఉత్సవాల వేళ అమ్మవారి కృపతో వర్షాలు సమృద్ధిగా కురవాలని, గ్రామాలు సుభిక్షంగా ఉండాలని,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మదానం సర్పంచ్ లతా కిరణ్ కుమార్ గౌడ్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,మాజీ సర్పంచులు నర్సిములు,యారం శేఖర్ రెడ్డి,శేఖర్ పంతులు,శేరిగూడ ప్రశాంత్ రెడ్డి,జగన్ నాయక్,బీఆర్ఎస్ నాయకులు వార్డు సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయాలు గద్దర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

## -టీజేఎస్ నేత సత్తూరి పుష్పనీలా గౌడ్



**నాగోల్,ఆగస్టు,6 (ప్రజావినికిడి)**
తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమానికి భావజాల దిశా నిర్దేశం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి సందర్భంగా, అలాగే ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతి సందర్భంగా నాగోల్ లో తెలంగాణ మహిళా జన సమితి ఆధ్వర్యంలో ఘన నివాళులు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్, గద్దర్, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సిద్ధాంతపరమైన మార్గదర్శకత్వం చీరస్మరణీయమని పేర్కొన్నారు. అలాగే ప్రజా గాయకుడు గద్దర్ తన అట పాటలతో సామాజిక చైతన్యాన్ని రగిలించి ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి కార్యకర్తలు కంబాలపల్లి శ్రీనివాస్ యాదవ్ డి.లక్ష్మమ్మ జేబీ దీపారాణి,బి. రుక్మిణి మహిళా కార్యకర్త కే. ఉషారాణి పాల్గొన్నారు.

# జాతీయస్థాయి డెఫ్ బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా చాటిన బూర్చు గోపి




**ఎల్బీనగర్,ఆగస్ట్ 6,(ప్రజావినికిడి):**జాతీయస్థాయి డెఫ్ సీనియర్, జూనియర్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో కొత్తపేటకు చెందిన బూర్చు సురేశ్,అనూష దంపతుల కుమారుడు మాస్టర్ బూర్చు గోపి బ్యాడ్మింటన్లో జూనియర్ బాయ్స్ సింగిల్స్, డబుల్స్ అండర్-19లో బ్రౌంజ్ మెడల్స్ సాధించి సత్తాచాటాడు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ, తెలంగాణలోని మొయినాబాద్ లోనీ జ్వాలాగుట్ట బాడ్మింటన్ అకాడమీలో డెఫ్ ఎనేబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8 రాష్ట్రాలకు జరిగిన 2026 సంవత్సర జాతీయ డెఫ్ సీనియర్, జూనియర్‌స్పోర్ట్ ఛాంపియన్షిప్లో తాను మెడల్స్ సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో దేశానికి ప్రాతినిధ్యం వహిస్తానని, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకువస్తానని తెలిపారు. నా విజయంలో కీలక పాత్ర పోషించిననాగోల్ కు చెందిన బీబీబీఏ ఆర్ త్రి బ్యాడ్మింటన్‌కోచ్లకు, కుటుంబసభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలుతెలియజేశారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కు ఆహ్వానం




**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధి శంభీపూర్ లోని కార్యాలయంలో ఈనెల 9వ తేదీ ఆదివారం మహేశ్వరం గ్రామంలో జరగనున్న పోచమ్మ తల్లి బోనాల వేడుకలో పాల్గొనాలని కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ని ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

# ప్రజల ఆకాంక్షే ఉద్యమానికి అసలైన బలం అంటూ ఉద్యమ స్ఫూర్తిని చాటిన మహానుభావుడు ప్రొ.జయశంకర్ సార్

**బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

**సింహపురి కాలనీలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా ప్రొ.జయశంకర్ సార్ విగ్రహం సాంబశివరెడ్డి**



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ వార్డులో తెలంగాణ సిద్ధాంతకర్త, మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని సింహపురి కాలనీలో కార్యక్రమ నిర్వాహకులు సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపీ.వివేకానంద్ హాజరై జయశంకర్ సార్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ పాత్ర చిరస్మరణీయమని,ఆయన చూపిన మార్గంలో నడుస్తూ తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆత్మగౌరవానికి, స్వీయ పాలనకు ప్రతీకగా నిలిచిన మహనీయుడి ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.
తెలంగాణ ఉద్యమానికి జీవితాంతం అంకితభావంతో సేవలందించిన జయశంకర్ సార్ ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని,ఆయన ఆశయ సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు సాంబశివ రెడ్డి, అంజన్ కుమార్ యాదవ్,వేముల శ్రీనివాస్,ధర్మా రెడ్డి,బాల్ రెడ్డి, సాయిరెడ్డి సురేందర్ రెడ్డి, టీఎస్.రెడ్డి, నర్సింహా రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, బెంబడి బుచ్చి రెడ్డి,నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళీ యాదవ్, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్,మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత, సింహపురి కాలనీ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాల్లు, సీనియర్ సిటిజన్స్,కాలనీ వాసులు



కార్యకర్తలు, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన కరాటే మాస్టర్లను అభినందించిన బిఆర్ఎస్ ఎల్పివిప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో ఏప్రిల్ 26వ తేదీన నిర్వహించిన ప్రపంచంలోనే అతిపెద్ద కరాటే కటా డెమోనిస్ట్రేషన్ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ రాఘవేంద్ర కాలనీకి కు చెందిన ఫైటర్స్ షోటోకాన్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు మాస్టర్ కాసర్ల కార్తీక్ అలాగే మాస్టర్ సోనియా పాల్గొని 25 నిమిషాల పాటు నిరంతరాయంగా కటా ప్రదర్శించి గిన్నిస్ వరల్డ్ రికార్డు నెలకొల్పారు.ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని ఫైటర్స్




షోటోకాన్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు మాస్టర్ కాసర్ల కార్తీక్ అలాగే మాస్టర్ సోనియాలు కుత్బుల్లాపూర్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలువగా గిన్నిస్ రికార్డ్ తో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మాస్టర్ కాసర్ల కార్తీక్ మరియు మాస్టర్ సోనియా లను ఎమ్మెల్యే అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఎంతో గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి, నియోజకవర్గానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల కీలక సమావేశం..






**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
గురువారం రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లిలోని దుర్గా కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ,పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. రాబోయే "హైదరాబాద్ - రంగారెడ్డి - మహబూబ్ నగర్" పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలు,సర్ ప్రక్రియ పురోగతిని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమీక్ష జరిగింది.
ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడం, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)ను బూత్ స్థాయిలో పార్టీ పట్టును బలోపేతం చేసే కార్యక్రమంగా భావించి క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలన్న విషయాలను శ్రీధర్ బాబు తో పాటు, మధుయాష్కీ తదితర నేతలు మాట్లాడుతూ వివరించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రకాష్ గౌడ్,అరికెపూడి గాంధీ,జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి , వజ్రేష్ యాదవ్ తదితర నేతలు ఉన్నారు.

# నేడు నేతన్న సేవలో

**అమరావతి,ఆగష్టు 6,(ప్రజావినికిడి):**
ఆంధ్రప్రదేశ్‌లో చేనేత కార్మికుల సంక్షేమానికి, వారి వృత్తిని పరిరక్షించేందుకు ప్రజా ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. చేనేత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునే లక్ష్యంతో 'నేతన్న సేవలో' అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 7వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లా చీరాలలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని అర్హులైన ప్రతి చేనేత కుటుంబానికి రూ.25,000 చొప్పున ఆర్థిక సాయం అందనుంది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 71,536 చేనేత కుటుంబాలకు మొత్తం రూ.179 కోట్లు జమ కానున్నాయి. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వనప్పటికీ, చేనేత వృత్తిని, దాని వారసత్వాన్ని కాపాడాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ బృహత్తర పథకాన్ని అమలు చేస్తోంది.
ఈ కొత్త పథకంతో పాటు ఇప్పటికే ప్రభుత్వం చేనేత రంగానికి అనేక విధాలుగా మద్దతు అందిస్తోంది. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తోంది. దీనివల్ల 62,541 చేనేత కుటుంబాలు, 10,032



పవర్‌లూమ్ యూనిట్లకు ప్రయోజనం చేకూరుతోంది. ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ.150 కోట్లు వెచ్చిస్తోంది. అంతేకాకుండా, చేనేతల వృద్ధాప్య పింఛన్ వయసును 50 ఏళ్లకు తగ్గించి, రాష్ట్రవ్యాప్తంగా 85 వేల మందికి నెలకు రూ.4,000 చొప్పున పింఛన్ అందిస్తోంది. ఈ పింఛన్ల కోసం ఏటా రూ.420 కోట్లు ఖర్చు చేస్తోంది. చేనేత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ భరోసా వారి జీవనోపాధికి అండగా నిలుస్తోంది.
చేనేత రంగాన్ని మౌలికంగా బలోపేతం చేసేందుకు కూడా ప్రభుత్వం దీర్ఘకాలిక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ రూపంలో రూ.79 కోట్లు అందించింది. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కు, రాజధాని అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం ఏర్పాటుకు కూడా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. భవిష్యత్తులో విశాఖపట్నంలో రూ.4,200 కోట్ల భారీ పెట్టుబడితో సుస్థిర టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కానుండటం ఈ రంగ అభివృద్ధికి మరింత ఊతమివ్వనుంది.

ముఖ్యమంత్రి పర్యటన వివరాలు
ఈ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చీరాలలో పర్యటించనున్నారు. ఉదయం 10:30 గంటలకు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి, వేటపాలెం మండలం కొత్తపేటకు చేరుకుంటారు. ఉదయం 11:05 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1:35 గంటలకు జాంద్రపేటలో ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో నేతన్నలతో ముఖాముఖి నిర్వహిస్తారు. సాయంత్రం 4:10 గంటలకు కొత్తపేటలో టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశంలో పాల్గొని, తిరిగి క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు.

# నీతికి నిజాయితీకి త్యాగానికి మారుపేరుగా నిలిచిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధన కోసమే నిరంతరం పరితపించిన మహనీయుడు.. తెలంగాణ సిద్ధాంతకర్త..ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయం లో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి..ఈ కార్యక్రమంలో ఏ ఆర్ సాధు యాదవ్, దుండిగల్ మాజీ సర్పంచ్ కావాలి గణేష్,దరువు అంజన్న,మేడ్చల్ జిల్లా సంస్కృతిక సేవా అధ్యక్షులు డి.రాహుల్, అమర్ పటేల్, నరసింహారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాంగ్ ఎల్‌సీతో విద్యుత్ ఉద్యోగికి తీవ్ర గాయాలు

**అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమా.?**

**వాజేడు,ఆగష్టు 7,(ప్రజావినికిడి):**
ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మవరం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అధికారుల నిర్లక్ష్యం మరోసారి బయటపడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహించే కొందరు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా కింది స్థాయి ఉద్యోగులు ప్రమాదాలకు గురవుతున్నారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ధర్మవరం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పేరూరు ఫీడర్ వద్ద విధులు నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ ఉద్యోగి అట్టం రాజబాబు, కరెంటు పోల్ పై మరమతులు చేస్తున్న క్రమంలో రాంగ్ ఎల్‌సీ ఇవ్వడంతో విద్యుత్ షాక్‌కు గురై పైనుండి క్రింద పడి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ ఉన్న కొందరు పేరూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.ఈ ఘటనతో విద్యుత్ శాఖలో భద్రతా ప్రమాణాల అమలుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహించే సమయంలో సరైన భద్రతా చర్యలు పాటించకపోవడం,ఎల్‌సీ జారీ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ ఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు అమలు చేయాలని ఉద్యోగులు, స్థానికులు కోరుతున్నారు.



# ఘనంగా తుడుందెబ్బ ఆవిర్భావ దినోత్సవం

**1/70,యాక్ట్,పీసా చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్..**



**వాజేడు ఆగష్టు 7,(ప్రజావినికిడి):**ములుగు జిల్లా, వాజేడు మండలం, గుమ్మడిదొడ్డి, తుడుందెబ్బ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుమ్మడిదొడ్డి గ్రామంలో తుడుందెబ్బ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తుడుందెబ్బ ఉద్యమానికి దాదాపు 30 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా మండల అధ్యక్షుడు తొర్రెం సంతోష్ జెండాను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా నిర్వహించిన సభలో తుడుందెబ్బ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం జానకిరమణ, మాట్లాడుతూ, ఆదివాసీల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం తుడుందెబ్బ ఎల్లప్పుడూ ఉద్యమబాటలోనే కొనసాగుతుందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 భూ బదిలీ నియంత్రణ చట్టం మరియు పీసా, చట్టంను కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఆదివాసీల భూములు, అటవీ హక్కులు, స్వయం పాలన హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోరాటాలను కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల నాయకులు కార్యదర్శి చాప లక్ష్మణ్ రావు వాసం సంతోష్ , రవీందర్, హరికృష్ణ, సూర్యప్రకాశ్, యాదగిరి,వంశి, హరినాథ్, రామకృష్ణ . సంతోష్,హరి, సాయి కుమార్, సాయి తేజ కార్యకర్తలకు మహిళలు ఆదివాసి పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని తమ సంఘీభావన ప్రకటించారు.

# సన్నరకం,వరి విత్తనాలు, ఆన్లైన్ చేసుకోవాలి

**వాజేడు,ఆగష్టు 6,(ప్రజావినికిడి):**
రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన 7 రకాల సన్న వరి రకాలను కొనుగోలు చేసిన సంభందిత విత్తన డీలర్ దగర వెళ్లి ప్రతి రైతు సీడ్ సేల్స్ మేనేజ్మెంట్ సిస్టమ్ లో 10 తేదీ లోపు ఆన్లైన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారులు తెలిపారు లేకుంటే వరి కొనుగోలు చేయడానికి వెళ్ళినప్పుడు ఇబ్బందులు ఏర్పడుతాయి అని వారు తెలిపారు బోనస్ లభించదు.రైతు తన సొంత విత్తనం వేసుకుంటే వాళ్ళు సంభందిత ఎఈఓ దగ్గరకు వెళ్ళి సెల్ఫ్ డిక్లరేషన్ ఇచ్చి ఆన్లైన్ చేయించుకోవాలి అన్నారు ఈ నెల 10.ఆన్లైన్ కి ఆఖరి తేది వారు తెలిపారు



# ప్రజా సమస్యలపై శ్రద్ధపెట్టని పార్లమెంటు !

**అమరావతిఆగస్టు 6,(ప్రజావినికిడి):** పార్లమెంట్ సమావేశాలు నానాటికీ దిగజారి పోతున్నాయి. అధికార, విపక్షాల పట్టుతో సమావేశాలు సాగడం లేదు. గందరగోళం మధ్యనే ప్రభుత్వం బిల్లులు పాస్ చేసుకుంటూ పోతోంది. విపక్షం కూడా తాము పట్టిన కుందేటికి మూడేకాళు అన్నచందంగా సాగుతోంది. చర్చలు జరక్కుండా ప్రజాధనం వృధా చేస్తున్నారు. వర్షాకాల సమావేశాలు కూడా ఎలాంటి పురోగతి లేకుండా ముగింపు దశకు చేరుకున్నాయి. అసలు మోడీ హయాంలో చర్చలు సాగడం లేదని అనుకుంటుంటే విపక్షం అంతకుమించి అన్నట్లుగా పార్లమెంట్ స్తంభనకే పట్టుబుడతోంది. ఇది నిజంగా పార్లమెంట్ చరిత్రలో మాయని మచ్చగా నిలిచిపోవడం ఖాయం. ఎందుకంటే గత కొన్ని ఏళ్లుగా పరిశీలన చేస్తే అసలు చర్చలు సాగడం లేదు. అర్థవంతమైన చర్చలు అస్సలు చేయడం లేదు. విపక్షలు పార్లమెంట్‌లో గందరగోళం సృష్టించి, పార్లమెంట్ బయట ఆందోళనలు చేస్తున్నాయి. పార్లమెంట్‌లో ఎన్నో అవకాశాలు ఉంటాయి. ఎన్నో రూల్స్ ఉంటాయి. వారు చర్చించాల్సన విషయాలను ఈ పద్దతిలో చర్చించడం లేదు. కేవలం రాజకీయం క ఓసం రచ్చ మార్గాన్ని ఎన్నుకున్నాయి. ఇకపోతే స్పీకర్ సమర్థతపైనే చట్టసభల్లో సమస్యలపై చర్చ సాగుతుంది. స్పీకర్ నిజాయితీగా, నిష్పక్ష పాతంగా ఉంటే చట్టసభల్లో అర్థవంతమైన చర్చకు అవకాశం ఉంటుంది. అసెంబ్లీ అయినా పార్లమెంట్ అయినా ఇదే వర్తిస్తుంది. గతంలో కాంగ్రెస్ హయాలో అయినా, ఎన్‌డిఎ హయాంలో అయినా చర్చలు ఫలవంతంగా సాగేవి. ప్రతిపక్షాలు ఎక్కడ ఏ సమస్యలు లేవనెత్తుతాయా అని ప్రభుత్వాలు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేసేవి. నీలం సంజీవరెడ్డి, బలరామ్ జాకడ్, శివరాజ్ పాటిల్, పిఎ సంగ్మా ఇలా ఎందరో స్పీకర్లు సభాధ్యక్షస్థానానికి వన్నె తెచ్చారు. సమస్యలపై చర్చలకు అవకాశం ఇచ్చారు. ఇక్కడ చర్చలంటే విపక్షం నుంచే అన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే గత 12 ఏళ్లుగా అంటే..మోడీ అధికారం చేపట్టిన తరవాత చట్టసభల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోయింది. అర్థవంతం కాదు కదా అసలు చర్చలకే ఆస్కారం కనిపించడం లేదు. విపక్షం నుంచి ఎవరైనా లేస్తే..స్పీకర్ మైక్ కట్ చేయడం అలవాటు చేసుకున్నారు. అలాంటప్పుడు ప్రజలు ఏమనుకుంటున్నారో ఎలా తెలుస్తుంది. నిజానికి ప్రభుత్వమే చర్చలకు ఆహ్వానించాలి. తమ పాలనా విధానాలపై ప్రజల్లో ఎలాంటి ప్రభావం ఉందో అన్నది తెలుసుకోవాలి. అయితే మోడీ ప్రభుత్వం సమస్యలపై చర్చలను కోరుకోవడం లేదు. చర్చ జరిగితే సమాధానం ఇవ్వడం, ఇరుకున పడడం ప్రభుత్వానికి ఇష్టం లేదన్నది అర్థం అవుతోంది. ఇలాంటి సందర్భాల్లో స్పీకర్ జోక్యం చేసుకుని ప్రతిపక్ష సభ్యులతో మాట్లాడడం, వారిని అనునయించడం జరిగేది. వారు ఏం కోరుకుంటున్నారో మైక్ ఇవ్వడం ద్వారా తెలుసుకోవచ్చు. కానీ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా అలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఏదేని సమస్యపై లేచి నిలబడితే మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన అరోపణ. కనీసం విపక్షనేతకు గౌరవం ఇవ్వాలన్న ఆలోచన కూడా లేకుండా లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వ్యవహరిస్తున్నారని విపక్ష సభ్యులు



పదేపదే అరోపిస్తున్నారు. సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించే వారికి ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఇక ఈ సీజన్‌లో అసలు విపక్ష సభ్యులు కూడా మాట్లాడకుండా పోడియం వద్దకు రావడం, నినాదాలు చేయడం, వెళ్లిపోవడం అలవాటు చేసుకున్నారు. దీంతో స్పీకర్ కూడా సభను వాయిదా వేసి పోతున్నారు. ఇంత జరుగుతున్నా ప్రధాని మోడీ సభకు హాజరు కావడం లేదు. విద్యార్థుల సమస్యలు కావచ్చు, ఇతర సమస్యలు కావచ్చు..ప్రధాని మాట్లాడడం లేదు. కేవలం సోషల్ మీడియా ద్వారా తన భావాలను వెల్లడిస్తున్నారు. బలాల సంఖ్య ఎలా ఉన్నా విషయం మాత్రం ప్రజలకు కూడా అర్థం అవుతోంది. పార్లమెంట్ సమావేశాలు ఎన్ని రోజులు జరిగినా

మొక్కుబడిగా మమ అనిపిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ సాగడం లేదు. దేశంలో అవినీతి, అక్రమాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అనేక సమస్యలు ఉన్నాయి. సమావేశాల్లో అనేక అంశాలపై చర్చకు అవకాశం ఉంటుంది.కానీ విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. కేవలం ప్రధాని పడికట్టు పదాలతో ఇచ్చే ఉపన్యాసమే ప్రధాన వార్తగా చలామణి అవుతుంది. వికసిత భారత్, ఆత్మనిర్భర భారత్ వంటి పడికట్టు పదాలు తప్ప దేశం పురోగతికి సంబంధించి న అంశాలపై చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వాజ్‌పేయ్, పివి నరసింహారావు, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రధానులుగా ఉన్న సమయాల్లోనూ పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు సాగేవి. కానీ ప్రస్తుతం చర్చలకు ఆస్కారం లేకపోవడంతో విపక్ష ఎంపిలు పోడియం వద్ద ఆందోళన చేయడం, సభనుంచి బయటకు రావడం రివాజుగా మారింది. ఇకపోతే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ విషయంలో ఎందుకనో విపక్షం వైపు చూడడం మానేశారు. విపక్ష సభ్యుల ప్రస్తావనలకు స్పందించడం లేదు. ఇది ఆయన ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అంతేకాదు...తన వైఖరిని మార్చుకుని ప్రజలకోసం పార్లమెంట్ అన్నది గుర్తించాలి. రాజకీయంగా ఎన్ని విభేదాలు ఉన్నా, పార్లమెంటులో చర్చలు జరగాలి. అర్థవంతమైన చర్చలకు ఆస్కారం ఉండాలి. స్పీకర్ అలాంటి అవకాశం కల్పించాలి. గతంలో పనిచేసిన స్పకీర్లు అనుసరించిన తీరును నడవాలి. అప్పుడే పార్లమెంట్ సమావేశాలకు అర్థం ఉంటుంది. అధికార బిజెపి కూడా ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయడానికి సిద్దంగా ఉండాలి. గత పదేళ్లతో పోలిస్తే 2024 ఎన్నికల్లో బిజెపి బలం గణనీయంగా పడిపోయింది. ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతున్నామని గుర్తించాలి. ఇంకా మభ్య పెట్టే పనులతో ప్రజల్లో మరింత పలచన కాకుండా చూసుకుంటే మంచిది. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో ప్రధాని సభకు రావడం మర్యాద. విపక్షాలకు కూడా ఆయన సూచనలు చేయవచ్చు. కానీ మంత్రులతోనే పనికానిచ్చేద్దాఆమంటే సరికాదు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. దీనిని గుర్తించకుంటే ప్రజలు తగిన సమయంలో స్పందిస్తారు.

## గోవా లైంగిక దాడి కేసు

### తరుణ్ తేజ్‌పాల్‌ను దోషిగా తేల్చిన బాంబే హైకోర్టు

**ముంబై,ఆగష్టు 6,(ప్రజావినికిడి):**



2013 నాటి లైంగిక దాడి కేసులో తెహెల్కా మాజీ సంపాదకుడు తరుణ్ తేజ్‌పాల్‌ను బాంబే హైకోర్టులోని గోవా ధర్మాసనం దోషిగా నిర్ధారించింది. 2021లో మాపుసా కోర్టు ఇచ్చిన తీర్పును ఈ ధర్మాసనం రద్దు చేసింది. జస్టిస్ డాక్టర్ నీలా గోఖలే, జస్టిస్ అమిత్ జమ్సందేకర్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఈ తీర్పును వెలువరించింది. ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద తరుణ్ తేజ్‌పాల్‌ను దోషిగా నిర్ధారించింది. అతడికి విధించిన శిక్షను ధర్మాసనం ప్రకటించనుంది. గోవా ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. కుమార్తె వయస్సు ఉన్న యువతితో అతడు ఈ విధంగా వ్యవహరించారని తెలిపారు. బాధితురాలు పదే పదే తిరస్కరించినప్పటికి తేజ్‌పాల్ తన ప్రయత్నాలను కొనసాగించాడని పేర్కొన్నారు. అదీకాక మ్యాగజైన్ సంపాదకుడిగా అతడు గౌరవమైన స్థానంలో ఉన్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నిందితుడు తరుణ్ తేజ్‌పాల్‌కు గరిష్టంగా శిక్ష విధించాలని ఈ సందర్భంగా కోర్టుకు తుషార్ మెహతా విజ్ఞప్తి చేశారు. 2013లో గోవాలోని ఓ రిసార్ట్ వేదికగా తెహెల్కా పత్రిక థింక్ ఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా మ్యాగజైన్ సంపాదకుడు తరుణ్ తేజ్ పాల్ తనపై లైంగిక దాడి చేశాడని సహోద్యోగి ఆరోపించారు. మరికొద్దిసేపట్లో కోర్టు అతడికి శిక్ష విధించనుంది. ఈ నేపథ్యంలో తేజ్‌పాల్ స్పందించారు. తనపై దయ చూపాలని ధర్మాసనాన్ని అభ్యర్థించారు. తన వయస్సు 62 ఏళ్లని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తాను బాధితుడిని నమ్ముతున్నానని అన్నారు. తనకు భార్య కూడా ఉందని పేర్కొన్నారు. అంతుకు మించి చెప్పడానికి ఏమీ లేదంటూ తేజ్‌పాల్ ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.

## మెటా తీరుపై మండిపడ్డ కేజ్రీవాల్

### తన ఖాతాను నియంత్రిండంపై ఆక్షపణ -ప్రధాని మోడీ ఒత్తిళ్లకు తలొగ్గద్దని సూచన

**న్యూఢిలీఆగష్టు 6,(ప్రజావినికిడి):**




ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌లో తన ఖాతాను ఎందుకు నియంత్రించారని ఆయన ప్రశ్నించారు. తన అకౌంట్ నియంత్రణపై మెటా అధికారులను ప్రశ్నిస్తే సరిగా సమాధానం ఇవ్వడం లేదని, ఈమెయిల్ పంపినా కూడా స్పందించడం లేదన్నారు. ప్రధాని మోదీ ఒత్తిళ్లకు తలగొద్దని మోటా సంస్థకు కేజ్రీవాల్ సూచించారు. తన సోషల్ మీడియా ఖాతాను భారత్‌లో ఎందుకు నిలిపివేశారో సంస్థ నుంచి ఎలాంటి స్పష్టత రాలేదని కేజ్రీవాల్ మండిపడ్డారు. మెటా ఇండియా కార్యాలయంలో మౌఖికంగా విచారించినా ఎలాంటి సరైన సమాధానం రాలేదని, తాము పంపిన ఈమెయిల్స్‌కు సాధారణ రసీదులు మాత్రమే వస్తున్నాయని ఆరోపించారు. ఇది చాలా చెత్త సేవ అంటూ అసహనం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి ఒత్తిళ్లకు తలవంచకండి.. లేదంటే భవిష్యత్తులో దేశంలో ప్రధాని ఖాతా ఒక్కటే నడుపుకోవడానికి మిమ్మల్ని అనుమతిస్తారు' అంటూ ఆయన ఎద్దేవా చేశారు. మెటా సంస్థ తన సేవలను మరింత బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని కేజ్రీవాల్ అన్నారు. కాగా, దేశంలో మెటా సంస్థపై ప్రస్తుతం తీవ్రస్థాయిలో ప్రభుత్వ నిఘా, విచారణ కొనసాగుతున్న తరుణంలో కేజ్రీవాల్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

---------

## తమిళనాట మరోమారు తమిళ్ తాయ్ వాళ్తు' వివాదం

### ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగందని పలువురు ఎంపి ఆరోపణ

**చెన్నై,ఆగష్టు 6,(ప్రజావినికిడి):** తమిళనాడులో రాష్ట్ర గీతమైన 'తమిళ్ తాయ్ వాళ్తు' ఆలాపన ప్రొటోకాల్ మరోసారి రాజకీయ వివాదానికి దారితీసింది. తిరునెల్వేలిలో జరిగిన మనోన్మణీయం సుందరనార్ యూనివర్సిటీ 33వ స్నాతకోత్సవంలో ప్రొటోకాల్ ఉల్లంఘన జరిగిందని ఎంపీలు ఆరోపించారు. కార్యక్రమంలో ముందుగా 'వందే మాతరం', అనంతరం జాతీయ గీతం, ఆ తర్వాత మూడో స్థానంలో 'తమిళ్ తాయ్ వాళ్తు' ఆలపించడాన్ని వారు తీవ్రంగా తప్పుబట్టారు. రాష్ట్ర గీతాన్ని ఈ విధంగా మూడో స్థానంలో ఉంచడం తమిళ ప్రజల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా.. ఆ గీత రచయిత సుందరనార్‌ను కూడా అవమానించడమేనని లేఖలో పేర్కొన్నారు. ఈ అంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం, ఎంపీ కార్తి చిదంబరం, చిరుతైగల్ కచ్చి నేత తిరుమావలవన్‌తో పాటు మొత్తం 21 మంది ఎంపీలు గవర్నర్‌కు సంయుక్తంగా లేఖ రాశారు. గత ఐదు దశాబ్దాలుగా కొనసాగుతున్న సంప్రదాయం ప్రకారం.. ప్రభుత్వ, విశ్వవిద్యాలయ కార్యక్రమాల్లో ప్రారంభంలో 'తమిళ్ తాయ్ వాళ్తు', ముగింపులో జాతీయ గీతం ఆలపించాలని వారు డిమాండ్ చేశారు. వరుసగా మూడోసారి ప్రొటోకాల్‌లో మార్పులు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొంటూ, భవిష్యత్తులో ఇలాంటి వివాదాలకు తావులేకుండా రాజ్‌భవన్ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ఎంపీలు విజ్ఞప్తి చేశారు.

## నీట్ శిక్షణ విద్యార్థి బలవన్మరణం

### హైదరాబాద్ బేగంపేటకు చెందిన వైష్ణవిగా గుర్తింపు

**విజయవాడ,ఆగష్టు 6,(ప్రజావినికిడి):** కృష్ణా జిల్లాలోని కానూరులో విషాదం చోటు చేసుకుంది. నీట్ శిక్షణ పొందుతున్న హైదరాబాద్ యువతి వైష్ణవి(19) బలవన్మరణానికి పాల్పడింది. హైదరాబాద్‌లోని బేగంపేటకు చెందిన వైష్ణవి నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ కోసం కృష్ణా జిల్లాలోని శ్రీ భారతి ఇన్‌స్టిట్యూట్‌లో చేరింది. మూడు వారాల కిందటే అక్కడకు వచ్చిన వైష్ణవి.. కుటుంబానికి దూరంగా ఉండలేకపోయింది. ఇంత దూరంలో ఉండి చదవలేనంటూ తల్లిదండ్రులకు ఫోన్ చేసిన తన బాధను చెప్పుకుంది. అయితే బిడ్డ భవిష్యత్తు బాగుండాలని భావించిన తల్లిదండ్రులు.. వైష్ణవికి సర్దిచెప్పారు. ఇంతలోనే



తాను ఉంటున్న హాస్టల్ గదిలో యువతి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. హాస్టల్ సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. యువతి మృతి సమాచారాన్ని కుటుంబసభ్యులకు తెలియజేయడంతో వారంతా హుటాహుటిన కృష్ణాజిల్లాకు చేరుకున్నారు. చదువు కోసం వెళ్లిన తమ బిడ్డ ఇలా విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అయితే, తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అంతరిక్షంలోకి 13.5 లక్షల మంది పేర్లు..

## నాసా సరికొత్త ప్రయోగం!

**న్యూఢిలీఆగష్టు 6,(ప్రజావినికిడి):**

అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా' మరో అద్భుత ప్రయోగానికి సిద్ధమైంది. తన నాన్సీ గ్రేస్ రోమన్ స్పేస్ టెలిస్కోప్‌తో పాటు ఏకంగా 13.5 లక్షల మంది పేర్లను అంతరిక్షంలోకి పంపనుంది. ఈ టెలిస్కోప్ భూమి నుంచి దాదాపు పది లక్షల మైళ్ల (1.6 మిలియన్ కిలోమీటర్లు) దూరానికి ప్రయాణించనుంది.ప్రపంచవ్యాప్తంగా ప్రజలు సమర్పించిన 13,50,144 పేర్లతో కూడిన ఒక మెమరీ కార్డును స్మారక ఫలకంలో అమర్చారు. ఫ్లోరిడాలోని కెన్నడీ స్పేస్ సెంటర్‌లో జులై చివరిలో టెక్నీషియన్లు ఈ ఫలకాన్ని టెలిస్కోప్‌కు విజయవంతంగా బిగించారు. ఈ పేర్లలో ఆర్టెమిస్-2, 3 మిషన్ల వ్యోమగాముల పేర్లు కూడా ఉన్నాయి. నాసా తొలి చీఫ్ ఆస్ట్రానమర్, 'హబుల్ మదర్'గా పేరుగాంచిన డాక్టర్ నాన్సీ గ్రేస్ రోమన్‌కు గౌరవ సూచకంగా ఈ ఫలకాన్ని ఏర్పాటు చేశారు.సూర్యుడు-భూమి లాగ్రాంజ్ పాయింట్ 2 (ఎల్2) వద్ద ఈ రోమన్ టెలిస్కోప్ పనిచేస్తుంది. ప్రస్తుతం జేమ్స్ వెబ్ టెలిస్కోప్ కూడా ఇదే ప్రాంతంలో ఉంది. ఇది హబుల్ టెలిస్కోప్ కంటే దాదాపు 100 రెట్లు పెద్ద వీక్షణను అందించే కెమెరాతో సుదూర గ్రహాలను అన్వేషిస్తుంది. డార్క్ ఎనర్జీ, డార్క్ మ్యాటర్‌పై పరిశోధనలు చేయడంతో పాటు వందల కోట్ల గెలాక్సీలను మ్యాపింగ్ చేస్తుంది.నాసా, స్పేస్‌ఎక్స్ సంస్థలు కలిసి ఈ టెలిస్కోప్‌ను ఆగస్టు 30న ప్రయోగించడానికి లక్ష్యంగా పెట్టుకున్నాయి. కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్ హెవీ రాకెట్ ద్వారా దీనిని నింగిలోకి పంపనున్నారు. విశ్వాన్ని అన్వేషించే వ్యోమనౌకలపై మానవ గుర్తుగా పేర్లను పంపే సంప్రదాయాన్ని నాసా కొనసాగిస్తోంది.



## పసిడికి మళ్లీ రెక్కలు..

### ఏడు వారాల గరిష్ఠానికి ధర



అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో బంగారం ధరలు నేడు భారీగా పెరిగాయి. ఏడు వారాల గరిష్ఠ స్థాయికి చేరి ఇన్వెస్టర్లను ఆకర్షించాయి. అమెరికా ట్రెజరీ ఈల్డ్స్ (ప్రభుత్వ బాండ్లపై రాబడులు) తగ్గడంతో సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం వైపు మదుపరులు మొగ్గు చూపారు. పశ్చిమాసియాలో అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతున్న సంకేతాలు వస్తున్నప్పటికీ పసిడి ధర పెరగడం మార్కెట్ వర్గాలను ఆశ్చర్యపరిచింది.

మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో అక్టోబర్ 5న ముగియనున్న ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ ధర ట్రేడింగ్ ప్రారంభంలోనే 10 గ్రాములకు రూ. 536 పెరిగి రూ. 1,49,029 వద్ద పలికింది. ట్రేడింగ్ కొనసాగుతుండగా ఒకానొక దశలో రూ. 1,207 లాభపడి, గరిష్ఠంగా రూ. 1,49,700 స్థాయిని తాకింది. మరోవైపు వెండి ధరల్లో మిశ్రమ స్పందన కనిపించింది. సెప్టెంబర్ 4 ఫ్యూచర్స్ ధర కిలోకు రూ. 813 పెరిగి రూ. 2,28,397 గరిష్ఠ స్థాయికి చేరినప్పటికీ, ఆ తర్వాత లాభాలను నిలుపుకోలేకపోయింది.

**ధరల పెరుగుదలకు అసలు కారణం**

అమెరికా-ఇరాన్ మధ్య ఒప్పందం కుదరవచ్చన్న ఆశలు, హర్మూజ్ జలసంధిలో రాకపోకలు పునఃప్రారంభం కావచ్చన్న వార్తల నేపథ్యంలో ముడి చమురు ధరలు తగ్గుతాయన్న అంచనాలు బలపడ్డాయి. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 80 డాలర్ల దిగువకు పడిపోయింది. ముడి చమురు ధరలు తగ్గితే ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తుందని, దీనివల్ల అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచకపోవచ్చని మార్కెట్ భావిస్తోంది. ఈ అంచనాలతో యూఎస్ ట్రెజరీ ఈల్డ్స్ తగ్గాయి. బాండ్లపై రాబడులు తగ్గడంతో వడ్డీ రాని బంగారంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపించారు. ఇదే పసిడి ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలిచింది.

# చకచకా రాకా మూవీ షూటింగ్

## మెటర్నిటీ బ్రేక్‌లో దీపికా పదుకొణె

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె ప్రస్తుతం మాతృత్వాన్ని ఆస్వాదిస్తూ కుటుంబంతో సమయం గడుపుతున్నారు. అయితే ఆమె మెటర్నటీ బ్రేక్ కారణంగా అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'రాకా' షూటింగ్‌కు ఆటంకం ఏర్పడుతుందనే ప్రచారం జరుగుతున్న వేళ, చిత్రబృందం అందుకు పూర్తి భిన్నంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం. సినీ వర్గాల సమాచారం ప్రకారం, దీపికా మెటర్నటీ బ్రేక్‌ను ముందుగానే దృష్టిలో పెట్టుకుని చిత్రబృందం షూటింగ్ షెడ్యూల్‌ను ఎంతో కచ్చితంగా ఎ÷-లాన్ చేసింది. ఆమె అందుబాటులో ఉన్న సమయంలోనే ఎక్కువ భాగం సన్నివేశాలను పూర్తి చేయడంతో ప్రస్తుతం షూటింగ్ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతోంది. దీపికా విరామంలో ఉన్న రోజుల్లో ఇతర ప్రధాన నటీనటులతో చిత్రీకరణ నిర్వహిస్తూ ఒక్క రోజు కూడా వృథా కాకుండా మేకర్స్ జాగ్రత్తలు తీసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం దీపికా పదుకొణెకు సంబంధించిన షూటింగ్ దాదాపు పూర్తయినట్లు సమాచారం. చిన్న సన్నివేశాలు మాత్రమే ఉండగా, వాటిని తర్వాతి దశలో చిత్రీకరించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఆమె వ్యక్తిగత జీవితానికి, సినిమా నిర్మాణానికి మధ్య ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మేకర్స్ పక్కా ప్లానింగ్ చేసినట్లు తెలుస్తోంది. 'రాకా' సినిమాలో దీపికా పదుకొణె పాత్ర కథకు అత్యంత కీలకమని సమాచారం. ఆమె పాత్ర చుట్టూనే కథలో ప్రధాన మలుపులు తిరుగుతాయని టాక్ వినిపిస్తోంది. అందుకే షూటింగ్ ప్రారంభ దశలోనే ఆమె సన్నివేశాలకు ప్రాధాన్యం ఇచ్చి పూర్తి చేసినట్లు తెలుస్తోంది.భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'రాకా' ఒకటిగా నిలిచింది. భారీ తారాగణం, హై టెక్నికల్ స్టాండర్డ్స్, భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. షూటింగ్ అనుకున్న షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతుండటంతో, సినిమా విడుదల కూడా నిర్ణయించిన సమయానికే జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

-------------




# నవంబర్ 6న రామాయణ విడుదల

## అధికారికంగా ప్రకటించిన చిత్ర బృందం

నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'ను ప్రకటించినప్పుడే రెండు భాగాల విడుదల ఎప్పుడనేది చిత్రబృందం వెల్లడించింది. ఈ ఏడాది దీపావళి కానుకగా.. మొదటి భాగాన్ని, వచ్చే ఏడాది దీపావళికి రెండో పార్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ తెలిపారు. తాజాగా మొదటి భాగం అధికారిక విడుదల తేదీని చిత్ర నిర్మాణ సంస్థ ప్రకటించింది. నవంబర్ 6న రామాయణను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలుపుతూ పోస్ట్ పెట్టింది అదే రోజున రణ్‌బీర్ కుమార్తె రాహా పుట్టినరోజు కావడంతో ఈ తేదీ ఆయనకు మరింత ప్రత్యేకం కానుంది. ఇక ఈసినిమాలో మండోదరి పాత్రలో కాజల్ కనిపించనున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ఈ చిత్రం గురించి మాట్లాడారు. ఇది ఎంతో గొప్పగా రూపొందుతోందని.. ప్రపంచదేశాలకు మన సంస్కృతిని తెలియజేయడానికి రామాయణ సరైన కథ అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందే కథలను సృష్టించగల సామర్థ్యం భారతీయ సినిమాకు ఉందని చెప్పారు. రూ.4000కోట్లతో ఈ సినిమా రూపొందుతోంది. ఇందులో రాముడిగా రణ్‌బీర్ నటించగా.. సీతగా సాయిపల్లవి, రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. ఇటీవల ట్రైలర్‌ను విడుదల చేయగా అది విజువల్ వండర్‌గా యూట్యూబ్ ట్రెండిగ్‌లో నిలిచింది.




## 'వారణాసి'కి తప్పని లీకుల బెడద..

# భారీ యాక్షన్ క్లిప్ లీక్!



సూపర్ స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'వారణాసి'. ఈ సినిమాకు సంబంధించిన ఓ భారీ యాక్షన్ సన్నివేశం తాలూకు వీడియో క్లిప్ ఒకటి సోషల్ మీడియాలో లీకైంది. ఆగస్టు 8న మహేశ్ బాబు పుట్టినరోజుకు కొద్దిరోజుల ముందే ఈ వీడియో బయటకు రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వారణాసి ఘాట్స్‌లో చిత్రీకరించిన ఈ సన్నివేశంలో మహేశ్ బాబు రక్తసిక్తమైన రూపంలో కనిపిస్తున్నారు. ఈ వీడియో ఫుటేజ్ చూసి అభిమానులు ఒకవైపు ఉత్సాహంతో ఊగిపోతూనే, మరోవైపు భద్రతా వైఫల్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అయితే, ఈ వీడియో క్లిప్ అసలైనదేనా? కాదా? అనే విషయంపై చిత్రబృందం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ ప్రాజెక్టుకు లీకుల బెడద ఇదే మొదటిసారి కాదు. గతంలో సినిమా సెట్స్‌కు సంబంధించిన ఫొటోలు, కీలకపాత్రధారి పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్, చివరికి అనౌన్స్‌మెంట్ మెటీరియల్‌కు సంబంధించిన భాగాలు కూడా అధికారిక ప్రకటనకు ముందే ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమయ్యాయి. తాజా లీక్‌తో ఈ సమస్య మరోసారి తెరపైకి వచ్చింది. సెట్‌లో మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అభిమానులు కోరుతున్నారు.రాజమౌళితో మహేశ్ బాబు చేస్తున్న ఈ తొలి చిత్రం ఒక గ్లోబ్-స్పానింగ్ అడ్వెంచర్‌గా ఉండబోతోంది. ఇందులో ప్రియాంకా చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పవిత్ర నగరం కాశీలో ప్రారంభమయ్యే ఈ కథ, టైమ్ ట్రావెల్ నేపథ్యంతో అంటార్కిటికా, ఆఫ్రికా, ప్రాచీన రోమ్ వంటి ప్రాంతాలకు సాగుతుందని రాజమౌళి గతంలోనే వెల్లడించారు.ఇప్పటికే సినిమా షూటింగ్ 80 శాతం పూర్తయినట్లు సమాచారం. ప్రధాన యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ కూడా ముగిసింది. కీలక భాగాలను ఐమ్యాక్స్ కెమెరాలతో చిత్రీకరిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం చిత్రీకరణ, పోస్ట్-ప్రొడక్షన్ పనులను ఏకకాలంలో జరుపుతూ, 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# గత సినిమాలతో గుణపాఠం నేర్చుకున్నా

## ప్రేక్షకులు ఆదరించే కథలకు ప్రాధాన్యం ఇస్తా: వరుణ్ తేజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆయన వరుస ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన గత సినిమాల పరాజయాలపై వరుణ్ తేజ్ ఎంతో నిజాయితీగా స్పందించారు. 'మట్కా', 'ఆపరేషన్ వాలెంటైన్', 'గాండీవధారి అర్జున' వంటి చిత్రాలు ఎందుకు ఆశించిన ఫలితాన్ని అందుకోలేక పోయాయో తనదైన విశ్లేషణ చేశారు. భారీ అంచనాల మధ్య విడుదలైన 'మట్కా' సినిమాపై మొదటి నుంచే ప్రేక్షకుల్లో పెద్దగా ఆసక్తి కనిపించలేదని వరుణ్ తెలిపారు. ట్రైలర్ విడుదలైన తర్వాత వచ్చిన స్పందన చూసి, తన నుంచి ప్రేక్షకులు అలాంటి సీరియస్ కథలను ఆశించడం లేదనే విషయం అర్థమైందన్నారు. సినిమాలోని కంటెంట్ ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే స్థాయిలో లేకపోవడం కూడా పరాజయానికి ప్రధాన కారణమని ఆయన అంగీకరించారు. రొటీన్‌కు భిన్నంగా కొత్త తరహా సినిమాలు చేయాలనే ఉద్దేశంతో 'మట్కా', 'గాండీవధారి అర్జున', 'ఆపరేషన్ వాలెంటైన్' వంటి చిత్రాలు చేశానని వరుణ్ చెప్పారు. అయితే ఆ సినిమాలు కేవలం ఒక వర్గం ప్రేక్షకులకు మాత్రమే నచ్చాయని, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయాయని వెల్లడించారు. ఒక సినిమా చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ కలిసి చూసి ఎంజాయ్ చేయగలిగేలా ఉండాలి. ప్రేక్షకులు థియేటర్‌కు వస్తే ముందుగా వినోదాన్నే ఆశిస్తారు. ఆ బేసిక్ పాయింట్‌ను నేను మిస్ అయ్యాను అని వరుణ్ తేజ్ అన్నారు.

గత వైఫల్యాలు తనకు విలువైన పాఠాలు నేర్పాయని, ఇకపై వినోదానికి పెద్దపీట వేసే కథలను ఎంచుకుంటానని చెప్పారు. తన కొత్త చిత్రం 'కొరియన్ కనకరాజు' పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని వరుణ్ తేజ్ ధీమా వ్యక్తం చేశారు.





# కింగ్ జాకీ క్వీన్.. మూవీపై ఆసక్తికర అంశం

## అనుష్క కోసం 12 ఏళ్ల క్రితం రాసిన కథగా ప్రచారం

ఈ శుక్రవారం విడుదల కానున్న తెలుగు చిత్రాల్లో 'కింగ్ జాకీ క్వీన్ ' ఒకటి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిన ఈ పీరియాడిక్ క్రైమ్ డ్రామాపై సినీ వర్గాల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రానికి మరో ప్రత్యేకత ఏమిటంటే.. ప్రముఖ దర్శకుడు కిరణ్ కుమార్ చివరిసారిగా దర్శకత్వం వహించిన సినిమా ఇదే కావడం. దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తి తరేజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ప్రమోషనల్ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా వెల్లడించిన ఆసక్తికర విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ..

దర్శకుడు కిరణ్ కుమార్ ఈ కథను దాదాపు 12 ఏళ్ల క్రితమే సిద్ధం చేశారని వెల్లడించారు. అప్పట్లో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కించాలని భావించిన కిరణ్ కుమార్, కథానాయిక పాత్ర కోసం స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టిని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్ట్ రూపొందించారట. అయితే వివిధ కారణాలతో ఆ ప్రాజెక్ట్ అప్పట్లో సెట్స్‌పైకి వెళ్లలేదు. దీంతో సినిమా నిలిచిపోయినా, దర్శకుడు మాత్రం కథను వదిలిపెట్టకుండా కాలానికి అనుగుణంగా మార్పులు చేస్తూ మరింత బలోపేతం చేశారని తెలిపారు. మొదట అనుష్క కోసం రాసిన పాత్ర, కాలక్రమేణా మార్పులు చెంది ఇప్పుడు నటి యుక్తి తరేజా పోషిస్తున్న పాత్రగా రూపుదిద్దుకుందని సమాచారం. దీంతో ఎన్నో ఏళ్లుగా దర్శకుడు మనసులో ఉన్న కథ చివరకు 'కింగ్ జాకీ క్వీన్' రూపంలో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమాతో మరో ఆసక్తికర అంశం కూడా ఉంది. ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సోదరుడు శశి ఓదెల ఈ చిత్రంతో హీరోగా సినీ రంగంలోకి అడుగుపెడుతున్నారు. తొలి చిత్రంతోనే పీరియాడిక్ క్రైమ్ డ్రామా వంటి విభిన్న కథను ఎంచుకోవడం ఆసక్తికరంగా మారింది.ఇక హీరో దీక్షిత్ శెట్టి కీలక పాత్రలో నటిస్తుండగా, యుక్తి తరేజా కథానాయికగా కనిపించనున్నారు.

# ది ప్యారడైజ్ టీజర్ రిలీజ్..

## ఊర మాస్ లుక్ లో విశ్వరూపం చూపించిన నాని!



నాచురల్ స్టార్ నాని, మాస్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ 'ది ప్యారడైజ్'. 'దసరా' వంటి కల్ట్ బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ నుంచి తాజాగా అదిరిపోయే టీజర్ విడుదలైంది. ఇందులో నాని 'జడల్' అనే ఊర మాస్ పాత్రలో నెవర్ బిఫోర్ లుక్‌తో విశ్వరూపం చూపించారు. ప్రచార చిత్రం చూస్తుంటే బాక్సాఫీస్ వద్ద పెద్ద జాతరే జరగబోతోందని అర్థమవుతోంది... విడుదలైన టీజర్ మామూలుగా లేదు. 1980ల కాలం నాటి బ్యాక్‌డ్రాప్‌లో, సమాజంలో అణచివేతకు గురైన వర్గం తమ ఉనికి కోసం చేసే పోరాటానికి నాయకుడిగా నాని కనిపిస్తున్నారు. "ఈ దేశం ఎవరిది? ఈ జాగా ఎవరిది?" అంటూ కత్తులు పట్టుకుని నాని అరిచే అరుపులు మాస్ ఆడియన్స్‌కు ఫుల్ మీల్స్ అని చెప్పాలి. ఇక కండలు తిరిగిన దేహంతో, జడల జుట్టుతో నాని ఇంటెన్స్ అవతార్ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ తెప్పిస్తోంది.టీజర్‌కి బిగ్గెస్ట్ హైలైట్ మాత్రం ఆ చివర్లో నాని చెప్పిన పవర్ ఫుల్ డైలాగ్. "ఇరుగు దృష్టి, పొరుగు దృష్టి.. నల్లి గుట్లోన్ దృష్టి, బెదురు గుట్లోన్ దృష్టి..చెడు చూపులన్నీ పోవాలి అన్నీ దూరం కావాలిథూ థూ థూ!అంటూ నాని చెప్పిన తీరు థియేటర్స్ లో పూనకాలు పుట్టించేలా వుంది. ఇక ఆ కలెక్షన్ కింగ్ మోహన్ బాబు గారి స్టైల్, డైలాగ్ చెప్తే ఎలాంటి బేస్ ఉంటుందో, సేమ్ అదే వైబ్‌తో నాని థియేటర్లలో దద్దరిల్లేలా చేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613